


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 224 | బుధవారం 19 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


**మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య తీవ్ర వాగ్వాదం**



## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి



ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని నితిన్ నబిన్ ఆరోపణ

కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలను పదేపదే అవమానిస్తోందని విమర్శ

రాహుల్ గాంధీ ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా

యువత ఆకాంక్షలపై దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచన

2లో



# స్థానిక సంస్థల్లో... బీసీలకు రిజర్వేషన్

గ్రామీణ ప్రాంతాల్లో 34, పట్టణ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్లు

మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని నిర్ణయం

ఆర్థికసంఘం నిధులు నష్టపోకుండా సకాలంలో ఎన్నికల నిర్వహణ

దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినేట్‌లో చర్చ

2లో

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. అలానే పట్టణ ప్రాంతాల్లో బీసీలకు 33.1 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయిం చింది. ఎన్నికల హామీ మేరకు బీసీలకు రిజర్వేషన్లను పెంచే అంశంపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేసిన నేపథ్యంలో కేబినెట్ నిర్ణయంకు ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబర్‌లోగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణ యించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు నష్టపోకుండా ఉండేందుకు ఎన్నికలను సకాలంలో నిర్వహించాల్సిన అవసరాన్ని కేబినెట్ పరిగణనలోకి తీసుకుంది. బిసిలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్ని కలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబి నెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రికి అర్జున అవార్డు..



2లో

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం



2లో

నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం

కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి రెండో ర్యాంకుకు చేరిన రాష్ట్రం

సీఎం చంద్రబాబు నాయకత్వమే కారణమన్న మంత్రి లోకేశ్

స్పష్టమైన విజన్, పారదర్శక పాలనే విజయానికి మూలమని వెల్లడి

ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఏపీపై ఉందని వ్యాఖ్య

2లో

## ఎంపీలపై కేసుల్లో కేరళ, తెలంగాణ టాప్.. ఏపీలోనూ 50 శాతం మందిపై కేసులు

లోక్‌సభలో 251, రాజ్యసభలో 75 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు

ప్రజాప్రతినిధులపై దేశవ్యాప్తంగా 4,192 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడి

14 రాష్ట్రాల సీఎంలపైనా కేసులు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి 89 కేసులు

ఎంపీలపై కేసుల్లో కేరళ, తెలంగాణ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయన్న నివేదిక

2లో



భారత చట్టసభల్లో నేరచరితుల సంఖ్య ఆందోళనకర స్థాయిలో కొనసాగుతోందని మరోసారి స్పష్టమైంది. దేశంలోని 543 మంది లోక్‌సభ సభ్యుల్లో 251 మంది,

## నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

'ఎక్స్' వేదికగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

దేశ ప్రగతికి మీ మార్గనిర్దేశం కొనసాగాలని ఆకాంక్ష

2లో



# వైసీపీ హయాంలో ఫేక్ డేటా..

మా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్న లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వం ఫేక్ డేటాను చూపించిందని ఆరోపణ

డేటా ప్రక్షాళన తర్వాత ప్రవేశాల సంఖ్య పెరిగిందని వెల్లడి

గత రెండేళ్లలో ఏ ప్రభుత్వ పాఠశాలను మూసివేయలేదని స్పష్టీకరణ

2లో

తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా ప్రవేశాల సంఖ్య తప్పుగా నమోదైందని, తాము అధికారంలోకి వచ్చాక దాన్ని సరిచేశామని ఆయన పేర్కొన్నారు. ఈరోజు శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయని విమర్శించారు. 2022-23లో 7.6%, 2023-24లో 3.03%, 2024-25లో 3.24% చొప్పున ప్రవేశాలు తగ్గాయని గణాంకాలతో సహా



## ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ

2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం

బిఆర్‌ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు

ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం

విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

2లో

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం

టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ

పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరిక



2లో

తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూములను

# స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్

విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ప్రత్యక్ష ఎన్నికలు, పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్లు, చైర్మన్ల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్ల విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తూ.. ఒక్కరికి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించింది. పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించి కూడా కేబినెట్ పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే 12 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్, వేఫర్ ఎ÷–లాంట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్‌టెక్ ఆధ్వర్యంలో సోలార్ సెల్, మాడ్యూల్ ఎ÷–లాంట్, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలి తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడ ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధన రంగంలో హైబ్రిడ్, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. అమరావతి రైల్వే లైన్ కోసం భూసేకరణ, ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన అంశంపైనా నిర్ణయం తీసుకుంది. హ్యామ్ మోడల్‌లో రూ.7,469.46 కోట్లతో రోడ్లు, పార్కుల అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించేందుకు ఆమోదం తెలిపింది. బీసీ విద్యార్థుల కోసం జేఈఈ, నీట్ పరీక్షల శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉన్నత విద్యా రంగానికి సంబంధించి ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ ఏర్పాటు చేసే బిల్లుకు కూడా ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులకు మార్గం సుగమం కానుంది. ఏపీఎస్‌బీసీఎల్‌కు రూ.5 వేల కోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అవయవ మార్పిడికి సంబంధించిన ట్రాన్స్‌ఎ÷–లాంటేషన్ బిల్లుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్–2 నీటి ప్రాజెక్టులపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగింది. ఇదిలావుంటే ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి

పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపునకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్–టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' ఆవిష్కారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నేటి యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్టార్టప్‌ల ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర పార్టీ ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు..

నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం వేగంగా పారిశ్రామిక శక్తిగా ఎదుగుతుండటం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల వాతావరణంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను అందిస్తుండటంతో, ఇప్పుడు ప్రపంచం చూపు ఏపీ వైపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం

రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్.. టీఆర్‌ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు. విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం అటవికా న్యాయమని విమర్శించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఒక రకమైన చర్యలు.. లో క్లాస్ మాట్లాడితే మరో రకమైన చర్యలు తీసుకుంటారా ఇదేనా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రేవంత్ రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి భూమి అంటే కమర్షియల్ ట్రాన్సాక్షన్‌గా మారిపోయిందని ధ్వజమెత్తారు. గతంలో బీఆర్‌ఎస్ హయాంలో కూడా మూడు వేల ఎకరాల భూమిని పేదలకు ఇచ్చిందని.. ఆ తర్వాత ఆపేసిందని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న, అన్యాక్రాంతమైన భూములను సేకరించి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వడం సాధ్యమేనని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి – పదేపదే గతంలో జరిగిన విషయాలనే ప్రస్తావిస్తూ.. చేయాల్సిన పనులను పక్కన పెట్టకూడదని కవిత పేర్కొన్నారు.

## పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రికి అర్జున అవార్డు..

**2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలు**

**మొత్తం 17 మంది క్రీడాకారులను వరించిన అర్జున పురస్కారం**

**ఈ ఏడాది ఎవరికీ మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు ప్రకటించని కేంద్రం**

**చెస్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్, అథ్లెట్ తేజస్విన్ శంకర్‌కు కూడా అర్జున**

**పలువురు కోచ్‌లకు ద్రోణాచార్య, క్రీడా ప్రముఖులకు జీవన సాఫల్య పురస్కారాలు**

కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలను మంగళవారం ప్రకటించింది. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రిని ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు వరించింది. మహిళల డబుల్స్‌లో తన భాగస్వామి ట్రీసా జాలీతో కలిసి పుల్లెల గాయత్రి ఈ పురస్కారానికి ఎంపికైంది. వీరితో పాటు డెకాథ్లాన్ అథ్లెట్ తేజస్విన్ శంకర్, చెస్ ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ సహా మొత్తం 17 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులను ప్రకటించారు. అయితే, ఈ ఏడాది దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును ఎవరికీ ప్రకటించకపోవడం గమనార్హం. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) అరుణ్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఈ అవార్డుల జాబితాను విడుదల చేసింది. గత నాలుగేళ్లుగా నిలకడగా రాణిస్తూ, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించిన వారికి అర్జున అవార్డును ప్రదానం చేస్తారు. కామన్వెల్త్ క్రీడల్లో డెకాథ్లాన్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా తేజస్విన్ శంకర్ చరిత్ర సృష్టించగా, ఫిడే మహిళల ప్రపంచ కప్ గెలుచుకుని దివ్య దేశ్‌ముఖ్ సంచలనం రేపారు. హాకీ క్రీడాకారుడు హార్దిక్ సింగ్ పేరు ఖేల్ రత్న కోసం పరిశీలనకు వచ్చినప్పటికీ, అతను పోటీ నుంచి తప్పుకోవడంతో ఈసారి ఎవరికీ ఈ పురస్కారం దక్కలేదని తెలిసింది. సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అరుమై నాయగంను అర్జున అవార్డు (జీవన సాఫల్యం) వరించింది. 1962 జకార్తా ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులో ఆయన సభ్యుడు. కోచ్‌లకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డులు ముగ్గురిని వరించాయి.

## ఎంపీలపై కేసుల్లో కేరళ, తెలంగాణ టాప్..

## ఏపీలోనూ 50 శాతం మందిపై కేసులు

233 మంది రాజ్యసభ సభ్యుల్లో 75 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారని సుప్రీంకోర్టులో దాఖలైన ఓ అఫిడవిట్ వెల్లడించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా ఈ వివరాలను కోర్టు ముందుంచారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) డేటాను ఉటంకిస్తూ హన్సారియా ఈ నివేదికను సమర్పించారు. దీని ప్రకారం.. లోక్‌సభలోని 251 మంది ఎంపీలలో 170 మందిపై ఐదేళ్లకు పైగా శిక్ష పడే తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయి. అలాగే, రాజ్యసభలో కేసులు ఎదుర్కొంటున్న 75 మందిలో 40 మందిపై తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. 2018 నుంచి సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు పర్యవేక్షిస్తున్నప్పటికీ, ప్రజాప్రతినిధులపై పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మాజీ, ప్రస్తుత చట్టసభ్యులపై 4,192 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నివేదిక ప్రకారం.. దేశంలోని 28 రాష్ట్రాలకు గాను 14 రాష్ట్రాల ముఖ్యమంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధికంగా 89 కేసులు ఉండగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన సువేందు అధికారిపై 29, కర్ణాటకకు చెందిన డీకే శివకుమార్‌పై 19 కేసులు ఉన్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే.. కేరళలోని 20 మంది ఎంపీల్లో 19 మంది (95 శాతం) క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో 17 మంది ఎంపీల్లో 14 మంది (82 శాతం)పై కేసులున్నాయి. ఒడిశా (76 శాతం), జార్ఖండ్ (71 శాతం), తమిళనాడు (67 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 50 శాతం మంది ఎంపీలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ కేసుల విచారణలో జాప్యాన్ని నివారించేందుకు, ఎంపీలు, ఎమ్మెల్యేల కేసుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు కేవలం ఆ కేసులనే విచారించాలని, అవి పూర్తయ్యాకే ఇతర కేసులను చేపట్టాలని హన్సారియా కోర్టుకు సూచించారు. ఛార్జ్ ఫ్రేమ్ చేసిన ఏడాదిలోగా కేసులను పూర్తి చేసేలా హైకోర్టులు నెలవారీగా పర్యవేక్షించాలని ఆయన సిఫార్సు చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కేసుల పరిష్కారంలో పురోగతి లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని నివేదిక పేర్కొంది.

## నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఓ ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. నిర్మలా సీతారామన్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు అచంచలమైన శక్తితో దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈరోజు నిర్మలా సీతారామన్ పుట్టినరోజు కావడంతో ప్రధానమంత్రితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా..

వివరించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ డేటాను తొలగించామని, అవకతవకలను నివారించామని లోకేశ్ చెప్పారు. ఈ ప్రక్షాళన కారణంగా 2025–26లో ప్రవేశాలు 1.69% తగ్గినట్టు కనిపించినా, 2026–27 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి 0.94% మేర ప్రవేశాలు పెరిగాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలను కూడా మూసివేయలేదని మంత్రి సభకు తెలియజేశారు.



## పబ్లిక్ నోటీస్.

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా

S. Madhukumar S/o LaksmannaH`NO`2/72 sakunala village, orvakal (Mandal), kurnool (dist.) 03`08`2026

కర్నూల్ నుండి ఓర్వకలు కు వస్తుండగా ఆర్టీసీ బస్సులో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమా దవశాత్తు పోగొట్టుకున్నాను. నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ SRO జారీ చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ 808/2003 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్ 631/86 గల రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు మరియు మొబైల్ నెం : **6303205264** అంద చేయగలరు. మరియు దీనిపై జరుగు క్రయవిక్రయాలు చెల్లనిరవని తెలియజేయడమైనది.


## ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం

చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఏపీలో సినిమా షూటింగ్స్‌కు ఉచిత అనుమతులు..

## మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన

**ఏపీలో సినిమా షూటింగ్‌లకు ఉచితంగా అనుమతులు**

**సింగిల్ విండో విధానంలో వేగంగా క్లియరెన్స్**

**విజయవాడను సినీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు**

**వెండితెర-ఓటీటీ అవార్డుల కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేశ్ ప్రకటన**

**సినీ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ సహకారం**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో సినిమా షూటింగ్‌లకు ఉచితంగా, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తామని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన 'వెండితెర ఓటీటీ అవార్డ్స్ 2025–26' కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'విబి ఎంటర్‌టైన్‌మెంట్స్' సంస్థ 'సేవ్ ఆర్టిస్ట్ సేవ్ టాలెంట్' నినాదంతో ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు హాజరైన మంత్రి దుర్గేశ్, అవార్డు విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డబ్బింగ్, రీ–రికార్డింగ్ థియేటర్ల వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరహాలోనే విజయవాడను కూడా సినీ, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని సహజ సిద్ధమైన లొకేషన్లను చిత్ర పరిశ్రమ మరింతగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇదే కార్యక్రమంలో 'ఉత్తరం' చిత్రంలోని గీతాన్ని ఆవిష్కరించిన మంత్రి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభావంతులైన కళాకారులను, సాంకేతిక నిపుణులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను ప్రశంసించారు.



# ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానముకు 6 లక్షల రూపాయల విరాళం.

### చైర్మన్ చలం బాబు కు చెక్కు అందజేసిన గోళ్ళ రాజేష్.. దేవస్థానం అభివృద్ధి కి మరింత ఆర్థిక సహకారం అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధం.. గోళ్ళ రాజేష్..

నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక ) పట్టణంలోని స్థానిక ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానము లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా దేవస్థాన చైర్మన్ చలం బాబు ఆహ్వానం మేరకు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గోళ్ళ రాజేష్ దేవస్థానంకు విచ్చేశారు. ఈ సందర్భంగా గోళ్ల రాజేష్ కు దేవస్థాన ఆలయ ప్రధాన అర్చకులు మంగళ వాయిద్యాలతో సాథర స్వాగతం పలికారు. దేవస్థానముకు విచ్చేసిన గోళ్ళ రాజేష్ తో దేవస్థాన చైర్మన్ దేవస్థానం చలం బాబు దేవస్థానం లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు నూతన నిర్మాణాలు,కేదారేశ్వరి దేవి అన్నదాన సత్రాలు భక్తుల వసతి గృహ గురించి సవివరంగా గోళ్ళ రాజేష్ కు వివరించారు. దేవస్థానము లో కొనసాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసిన అనంతరం గోళ్ళ రాజేష్ ఆనందం వ్యక్తం చేశారు.అందులో భాగంగా తన వంతు సహాయంగా దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకొనేందుకు దేవస్థాన నిర్మాణ అభివృద్ధి కార్యక్రమాలకు ఆరు లక్షల విరాళాలం చెక్కును



శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చలం బాబుకు, దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందించారు. భవిష్యత్తులో దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఆర్థిక సాయం చేసేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నట్టు గోళ్ళ రాజేష్ తెలియజేశారు. పవిత్ర శ్రావణమాసం సందర్భంగా ముందుగా దేవ గణాధిపతి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ కేదారేశ్వరి సమేత శ్రీ ప్రథమనందీశ్వర స్వామి అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ చలం బాబు గోళ్ళ రాజేష్ కు శాలువాలు,పులదండలతో కూడా తో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు స్వామివారి ప్రత్యేక మంత్రోచ్ఛారణలతో గోళ్ళ రాజేష్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందించారు.

# మెగా యూత్ ఫోర్స్ లో మల్లేష్ కు స్థానం



బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 18: శ్రీశైలం నియోజకవర్గం లో మెగా యూత్ ఫోర్సులో జన సేనాని మల్లేష్ స్థానం లభించింది. నియోజకవర్గంలో కన్వీనర్ తో పాటు ఇద్దరు జాయింట్ కన్వీనర్లను నలుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఒక స్పోర్క్ పర్సన్ ను మెగా యూత్ ఫోర్స్ నియమించింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు మల్లేశ్వరయ్య ( మల్లేష్)ను ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించారు. తనకు ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా స్థానం కల్పించినందుకు మెగా యూత్ ఫోర్సు కు, మెగా కుటుంబానికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తో అభిరుచి మధు భేటీ.

**విశాఖలో మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**

**నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, మహానంది, అహోబిలం ఆలయాల విశిష్టతనునితిన్ నబిన్ కు వివరించిన అభిరుచి మధు**

**నంద్యాల జిల్లా ప్రతిష్టకు ప్రతీకగా నిలిచే 'నంది' విగ్రహం నితిన్ నబిన్ కు జ్ఞాపికగా బహూకరణ**

**పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతంపై నితిన్ నబిన్ కు వివరించిన అభిరుచి మధు**





నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లాలో నెలకొన్న ఆలయాల విశిష్టతను బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నభిన్ కు నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు వివరించారు. విశాఖపట్నంలో జరిగిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో నంద్యాల జిల్లాకు ఉన్న అపారమైన చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలను నితిన్ నబిన్ కు అభిరుచి మధు వివరంగా తెలియజేశారు.

**ఆధ్యాత్మిక క్షేత్రాల ప్రాశస్త్యం** ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రం, అష్టాదశ శక్తిపీఠం, అలాగే ప్రముఖ శైవక్షేత్రం మహానంది, నవ నారసింహులు కొలువైన అహోబిలం, చారిత్రక యాగంటి తదితర పవిత్ర పుణ్యక్షేత్రాల ప్రాముఖ్యతను నితిన్ నబిన్‌కు ఆయన వివరించారు. నంద్యాల జిల్లా ప్రతిష్టకు ప్రతీకగా నిలిచే 'నంది' విగ్రహాన్ని నితిన్ నబీన్ కు జ్ఞాపికగా బహూకరించారు.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం** అనంతరం నంద్యాల జిల్లాలో బీజేపీ సంస్థాగత నిర్మాణంపై వారు సుదీర్ఘంగా చర్చించారు. మండల, బూత్ స్థాయిలో పార్టీ విస్తరణకు తీసుకుంటున్న చర్యలను మధు వివరించారు. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ, పార్టీని మరింత పటిష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపడుతున్న పలు కార్యక్రమాలనుఅభిరుచి మధు నితిన్ నబిన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రతి బూత్‌లోనూ పార్టీని ఒక బలమైన శక్తిగా తీర్చిదిద్దే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు అభిరుచి మధు స్పష్టం చేశారు.నంద్యాల జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొనివెళుతున్నాని అన్నారు.అభివృద్ధి నంద్యాల ప్రజలు చూస్తున్నారని హై వే పనులు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.సంస్యగత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషిచేస్తున్నానని అన్నారు.

# జోనల్ ఇంటర్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరించారు గోళ్ళ రాజేష్..



### నంద్యాల జిల్లా టైక్వాండో గౌరవ అధ్యక్షులుగా,సలహాదారుగా గోళ్ళ రాజేష్ జిల్లా అసోసియేషన్ కమిటీ ఎన్నిక..

నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ హర్ష వర్ధన్ ఆధ్వర్యంలో ఈనెల ఆగస్టు 22,23వ తేదీన పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో జోనల్ ఇంటర్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగనుంది. తిరుపతి,చిత్తూర్, అనంతపురం,సత్యసాయి, కర్నూల్,నంద్యాల జిల్లాల నుంచి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు సబ్ జూనియర్ క్యాడేట్ జూనియర్ సీనియర్ 4 క్యాటగిరిలలో పార్టిసిపేషన్ జరగనుంది. ఈ టోర్నమెంట్ కు నంద్యాల జిల్లా టైక్వాండో కమిటి జిల్లా గౌరవ అధ్యక్షులు,సలహాదారుగా కొనసాగుతూ అన్నిరకాల సహాయ,సహకారాలు అందిస్తున్నారు నంద్యాల వాసిప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్.ఈ టోర్నమెంట్ కు నంద్యాల జిల్లా టైక్వాండో అసోసియేషన్ వారు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించారు .అందుకు గోళ్ళ రాజేష్ సానుకూలంగా స్పందించినందుకు నంద్యాల జిల్లా టైక్వాండో కమిటి సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేష్ సేవా కార్యక్రమాల కార్యనిర్వాహకులు నూర్ బాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యతో పాటు క్రీడల్లో కూడా ఎంతో అవసరమని వారికి తోడ్పాటు అందించాలని వివిధ క్రీడా కార్యక్రమాలలో సహాయ సహకారాలు అందించాలని చెబుతున్న నేపథ్యంలో గోళ్ళ రాజేష్ నంద్యాల జిల్లా టైక్వాండో కమిటీ వారి ఆహ్వానాన్ని మన్నిస్తు విద్యార్థులకు తైక్వాండో శిక్షణ వారి రాష్ట్ర , జాతీయ, అంతర్జాతీయ లలో రాణించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అండ దండలు అందిస్తానని గోళ్ళ రాజేష్ తెలియజేసినందుకు నంద్యాల జిల్లా టైక్వాండో కమిటీ సభ్యులందరి తరపున కూడా గోళ్ళ రాజేష్ కు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ డిఎం గౌస్, ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీ, సెక్రెటరీ బిలాల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22, 23వ తేదీలలో నంద్యాలలో పధమ రాయలసీమ జోనల్ తైక్వాండో పోటీలు

**-రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహణ**

**-పోటీల పోస్టర్స్ ఆవిష్కరించిన కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి రియాజ్**




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 18 . (నంది పత్రిక ):ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22,23వ తేదీలలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రధమ రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడా పోటీలు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. టి . చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి సర్దార్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్స్ ను ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్,అంతర్జాతీయ లయన్స్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, పోటీల నిర్వాహక కార్యదర్శి రియాజ్, కోచ్ లు బాలకృష్ణ, షానవాజ్ లతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో తైక్వాండో క్రీడ ఒలింపిక్స్ లో గుర్తింపు పొందిన క్రీడ అన్నారు. తైక్వాండో లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు టోర్నమెంట్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులు సాధించాలని కోరారు. టోర్నమెంట్ లో పాల్గొనడం ద్వారా తమ ప్రావీణ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. 23వ తేదీ ఆదివారం సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

# ఈ నెల 22న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### - ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు

కొత్తపల్లి - నంది పత్రిక : వర్షాలు లేక పంటలన్నీ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు వ్యవసాయ కూలీలకు పనులు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఈనెల 22న ఆత్మకూరు ఏ డి ఏ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు వ్యవసాయ కూలీలు కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ మండల కార్యదర్శి ఎస్ సంజీవరాయుడు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు మంగళవారం సింగరాజు పల్లె గ్రామంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గంగన్న అధ్యక్షతన రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెలలో కురిసిన వర్షాలకు మండలంలోని రైతులు మొక్కజొన్న ప్రతి మినుము సోయా వరి తదితర పంటలను అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేశారు జులై ఆగస్టు నెలలో వర్షాలు కురవకపోవడం వల్ల వేసిన పంటలు ఎదుగుదల లేక ఎండిపోతున్నాయి ఇప్పటికే చాలామంది రైతులు వేసిన పంటలను చెడగొట్టుకోవలసినటువంటి పరిస్థితి ఏర్పడింది మరోపక్క వ్యవసాయంలో పనులు లేక వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం లేదు మండలంలో తీవ్రమైనటువంటి కరువు చాయలు అమ్ముకున్నాయి ప్రభుత్వం రైతుల చేత పంటల బీమా చేయిస్తుంది తప్పా రైతులను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు గత రెండు సంవత్సరాలుగా బీమా కంపెనీలకు వేలకోట్ల రూపాయలు ఆదాయాన్ని సమకూరు వస్తున్నాయి గాని రైతులకు బీమా చెల్లింపులు సక్రమంగా జరగలేదని ఆరోపించారు ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటిస్తేనే రైతులకు బీమా పరిహారం అందుతాయన్నారు వ్యవసాయ కూలీలకు కరువు కూపన్ల ద్వారా బియ్యము నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని మండలంలో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా పశుగ్రాసాన్ని అందించాలని ఉపాధి కూలీలకు 250 రోజులు పని కల్పించి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గోపాల్ రెడ్డి వెంకటేశ్వర గౌడ్ ఏ కృష్ణుడుచిన్న స్వామి జ్ఞాన సూర్యుడు దేవకుమార్ గోపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల్లో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 18 . (నంది పత్రిక ):శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), పాణ్యం, నంద్యాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "10 కోట్ల వ్యసనరహిత ప్రతిజ్ఞ మహా ప్రచారం" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నషా ముక్త్ భారత్ అభియాన్ మరియు మిషన్ స్పందన్లో భాగంగా నిర్వహించారు.దాదీ ప్రకాశమణి జీ పవిత్ర స్మృతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహనకల్పించడం,ఆరోగ్యకరమైన మరియు వ్యసనరహిత సమాజ నిర్మాణానికి యువతను భాగస్వాములను చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని "మాదకద్రవ్యాలకు నో జీవితానికి అవును" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేశారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని ప్రతిజ్ఞ చేశారు.యువత మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై సమాజంలో అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కార్యక్రమంలో వక్తలు సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం 50 మందిని ఈ వ్యసనరహిత ప్రతిజ్ఞలో భాగస్వాములను చేసి వ్యసనరహిత భారతదేశ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రామచంద్రుడు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఇతరులను కూడా వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించి, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన మరియు వ్యసనరహిత భారతదేశ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమ

ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులను ఖరారు చేసింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత వర్ల రామయ్య, అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళా నేత దళవాయి రమాదేవిలను శాసనమండలికి నామినేట్ చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు సిఫార్సులతో కూడిన దస్త్రాన్ని ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపింది.

# ఏపిజేయు జర్నలిస్టు యూనియన్(ఏపీజేయు) రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక

### రాయలసీమ జిల్లాలలో ఏపి జేయు ను మరింత బలోపేతం చేస్తాం

### రాష్ట్ర కార్యదర్శి నందవరం శ్రీనివాసులు

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 18 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు)రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశాన్ని విజయవాడ పట్టణంలోని ఏపిజేయు రాష్ట్ర కార్యాలయం లో ఏపిజేయు వ్యవస్థాపకులు శ్రీపల్లి సిద్దార్థ, రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు నా మీద ఎంతో నమ్మకం తో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్(ఏపీజేయు) రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడంజరిగిందన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గా నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ,ఏపీ జేయు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పల్లి సిద్దార్థ , రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి శేఖర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కొమ్మోజు రమేష్, రాష్ట్ర కార్యదర్శి భగవాన్ కు హృదయ పూర్వక కృతజ్ఞత అభినందనలను తెలియజేస్తున్నానని తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్ర కమిటీ సభ్యులందరి సహకారంతో రాయలసీమ జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) ను మరింత బలోపేతం చేస్తానని, యూనియన్ లో సభ్యత్వాల నమోదు తో అభివృద్ధికి తనవంతు గా కృషి చేస్తానని తెలియజేసారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ (ఏపీ జేయు) లో ఉన్నటువంటి జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసినందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు . ఏపీ జేయు యూనియన్ లో నేను జిల్లా అధ్యక్షుడిగా,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, పనిచేసిన అనుభవంతో ఇప్పుడుమళ్ళీ నూతనంగా,రాష్ట్రకార్యదర్శిగా ఎంపిక కావడం జరిగిందని,నేను రాష్ట్ర కార్యదర్శి పదవిలో కొనసాగుతానని కలలో కూడా ఊహించలేదని తెలిపారు . కానీ ఏపీజేయు యూనియన్ అభివృద్ధి ని చూసి ఓర్వలేక కొందరు దుష్టశక్తులు ఏపీజేయు యూనియన్ నంద్యాల జిల్లా సభ్యులను విడగొట్టేందుకు దుష్టశక్తులు ప్రయోగిస్తున్నారని, అలాంటి ఉడత బెదిరింపులకు నేను ఎప్పుడు భయపడనని రాబోయే రోజుల్లో ఇంకా తాలూకా కమిటీలను కూడా వేసి మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు.ఎవరైనా సాటి జర్నలిస్టులకు సహాయం చేయవచ్చు గాని,వారిని చెడగొట్టడం మంచిది కాదు అని, ఇది జర్నలిస్టులో ఐక్యతను దెబ్బతీసేదిగా ఉంటుందన్నారు. నంద్యాల జిల్లాలో కొత్తగా ఎన్ని యూనియిన్ లు వచ్చిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజే యు) ఎప్పుడు ముందడుగు లోనే ఉంటుందని తెలిపారు. అదేవిదంగా రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాల మేరకు కర్నూలు, కడప, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, సత్య సాయి, చిత్తూరు, మదనపల్లి జిల్లాలలో ఏపి జేయు యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల జిల్లాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు,రాష్ట్రంలో 50 సం.లు దాటిన పాత్రికేయులకు అందరికి పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఉచితంగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని,జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జర్నలిస్టుల సంక్షేమ కమిటీలను ఏర్పాటు కోరుతూ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలను అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిబంధనలకు కట్టుబడి శక్తి వంచన లేకుండా, అహర్నిశలు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ప్రస్తుతం నాకు రాష్ట్రస్థాయిలో పదవులు రావడానికి,నా వెన్నంటూ ఉండి నన్ను ముందుకు నడిపించిన జిల్లా ఏపీజేయూ సభ్యులు మరియు జిల్లా కమిటీ నాయకులే అని అందరికి పేరు పేరు పేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు.



# నంద్యాలలో ప్రధమ రాయలసీమ జోనల్ తైక్వాండో పోటీలు

### రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహణ పోటీల పోస్టర్స్ ఆవిష్కరించిన కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి రియాజ్




**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక )** ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22,23వ తేదీలలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రధమ రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడా పోటీలు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. టి . చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి సర్దార్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్స్ ను ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్,అంతర్జాతీయ లయన్స్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, పోటీల నిర్వాహక కార్యదర్శి రియాజ్, కోచ్ లు బాలకృష్ణ, షానవాజ్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో తైక్వాండో క్రీడ ఒలింపిక్స్ లో గుర్తింపు పొందిన క్రీడ అన్నారు. తైక్వాండో లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు టోర్నమెంట్ లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులు సాధించాలని కోరారు. టోర్నమెంట్ లో పాల్గొనడం ద్వారా తమ ప్రావీణ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. 23వ తేదీ ఆదివారం సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

# డిప్యూటీ ఎంపీడీవో పోస్టు ఖాళీ

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 18:** బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో పోస్ట్ ఖాళీ ఏర్పడింది. దీనితో పాలనాపరంగా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీరు వీధిలైట్లు శానిటేషన్ తదితర అంశాలపై డిప్యూటీ ఎంపీడీవో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గతంలో ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న అన్నం పురుషోత్తం, విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యారు. ఈ కారణంగా జూన్ 10వ తేదీ నుండి పురుషోత్తం చెరువులో వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఇన్చార్జిని నియమించేందుకు 25 రోజుల సమయం పట్టింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులో డిప్యూటీ ఎంపీడీవో గా ఉన్న చంద్రమౌళిని నియమిస్తూ జూలై రెండవ తేదీన జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు చంద్రమౌళి జూన్ మూడవ తేదీ నుండి ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టారు. దీనికి తోడు మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం, లింగాపురం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. డిప్యూటీ ఎంపీడీవో గా అనుభవం లేని చంద్రమౌళి ఎలాగోలా బాధ్యతలను నిర్వహిస్తున్న సందర్భంలో శిక్షణ రూపంలో ఆయనకు ఊరట లభించింది. ఈనెల 17 నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే శిక్షణకు ఆయన వెళ్లిపోయారు. ప్రస్తుతం ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గా ఎవరిని నియమిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. విధి నిర్వహణలో ఎంపీడీవో సహకారం లేకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీవోలు ఒత్తిడికి గురై కక్కలేక మింగలేక విధులు నిర్వహిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుతం రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి గ్రామాలలో ఎస్సి ఎస్టి బీసీలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు బిజీగా ఉన్నారు. త్వరలో ఇందుకు సంబంధించి గ్రామ సభలు కూడా జరిగే అవకాశం ఉంది. వీటి నిర్వహణపై డిప్యూటీ ఎంపీడీవో పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పరిస్థితులలో ఇన్చార్జి ఎంపీడీవో లేకపోవడంతో, పరిపాలన ఏ విధంగా ముందుకు సాగుతుంది అన్నది చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఇన్చార్జిగా విధులను నిర్వహించేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదన్నది బహిరంగ రహస్యం. పని ఒత్తిడితోపాటు, రాజకీయ ఒత్తిడిలు కూడా అధికంగా ఉండటంతో ఇన్చార్జిగా పనిచేసేందుకు కొందరు కార్యదర్శులు అయిష్టత కనబరుస్తున్నారు.ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే ఇంచార్జి ఎంపీడీవోను నియమించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.

# హరినగరంలో ఉచిత వైద్య శిబిరం



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 18 (నంది పత్రిక):** మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని హరినగరం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ధరణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు రక్తపోటు మధుమేహం అలాగే జ్వరంతో బాధపడుతున్న 41 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు మలేరియా టైఫాయిడ్ పరీక్షలు కూడా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి టీవీఎస్ నాయుడు ఆదేశాల మేరకు హరినగరం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఐటిడిఏ ప్రోగ్రాం అధికారి బి పరమేశ్వర్ గ్రామాన్ని సందర్శించి వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. వైద్య సిబ్బంది పనితీరుతో పాటు ఓపీ సేవలు వ్యాధులు మందుల లభ్యత తదితర ఆరోగ్య ప్రమాణాలకు సంబంధించిన నివేదికలను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించి వైద్య సిబ్బందిని అభినందించారు. గిరిజన పీహెచ్సీలో ప్రైవేటు ఆసుపత్రులకు సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గిరిజనులకు సంబంధించిన వైద్య సేవలపై నిరంతరం దృష్టి సాధించాలని వైద్య అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, హెల్త్ సూపర్వైజర్లు మల్లేశ్వరి, రసూల్, ఏఎన్ఎం శంకరి భాయ్, అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి, ఆశా వర్కర్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో ఘనంగా ఎపియుడబ్ల్యుజే 70 వ ఆవిర్భావ దినోత్సవం

### హక్కుల సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లక్ష్యం

### 70 వసంతాలు ఘన చరిత్ర



**ఎమ్మిగనూరు ,ఆగస్టు 17. నంది పత్రిక:**ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజే) 70 వ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక సోమప్ప సర్కిల్ లో ఎపియుడబ్ల్యుజే తాలూకా అధ్యక్షుడు శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు హేమంత్ కుమార్ గౌడ్ జెండా ఆవిష్కరించారులి తాలూకా ప్రధాన కార్యదర్శి చిన్నఆకుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు పరమేశ్వర,రాష్ట్ర సమితి సభ్యులు దేవేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బజారప్ప,ఉస్మాన్, న్యాయ సలహాదారుడు ఆశ్రఫ్ , జిల్లా ఉపాధ్యక్షులు బాష, నూర్ అహమ్మద్, సీనియర్ నాయకులు మగ్బుల్, బాబురాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి రామక్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం ఈరన్న, తాలూకా సహాయ కార్యదర్శి శివ సమక్షంలో జెండా ఆవిష్కరణ, ప్రభుత్వ ఆసుపత్రి లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అది నగేష్ చేతుల మీదుగా రోగులకు పండ్లు,పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లక్ష్యం గా పని చేస్తున్న ఎపియుడబ్ల్యుజే ఘన చరిత్ర ను స్మరించుకొవాలి. ఇంత ఘన చరిత్ర కలిగిన యూనియన్ లో ఉండటం గర్వంగా ఉంది. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజే నాయకులు ఆవుల శ్రీనివాసులు, అశోక్, కాకర్ల జగదీష్, కే నరసింహులు, బాలాజి, జి రవి కుమార్, వెంకటాపురం నాగరాజు, గాజుల వెంకటేష్, అనిల్, సి ఈరన్న, వి రవి కుమార్, మహేశ్వర రెడ్డి,కడివెళ్ల బాష, అబ్దుల్,ఎల్లయ్య ఆచారి, అంపయ్య.ఆచారి, ఎం రాజు, హరి,వీరయ్య, జాఫర్, ఇలియాస్, బనవాసి ఈరన్న, రవీంద్ర రెడ్డి, లక్ష్మన్న, ప్రసాద్, నాగభూషణం, మహానంది,నాగలదిన్నె ఈరన్న, రంగన్న పాల్గొన్నారు.



# ఆగస్టు 22వ తేదీ న నంద్యాల జిల్లాస్థాయి చెస్ పోటీలు

### -12 వివిధ వయసు కేటగిరీలలో వేరు వేరు గా పోటీలు

### -వేదిక: ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న అచీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 18 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్ ఆర్ జి ఎస్ అకాడమీ నిర్వహణలో ఈనెల 22వ తేదీన నంద్యాల ఎన్జీవోస్ కాలనీలో ఉన్న అచీవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరువేరుగా జరుగుతాయని తెలిపారు. టోర్నమెంట్ కోఆర్డినేటర్ గా అచీవర్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ వ్యవహరిస్తారని అన్నారు.జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 21 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9010451585 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు పోలీసు అధికారుల అనుమతి

**బేతంచెర్ల ఆగస్టు 18 ( నందిపత్రిక ).** "త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక బేతంచర్ల కమిటీ" ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సెప్టెంబర్ 4 వ తేది నుండి 6 వ తేదీ వరకు, 3 రోజుల పాటు బేతంచర్ల పట్టణంలో జరుపుకొనుటకు,బేతంచెర్ల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబును మంగళవారం అనుమతి కోరగా,ఎస్ఐ అనుమతి ఇచ్చారు.వేడుకలు శాంతి యుతంగా ఘనంగా జరుపు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బేతంచెర్ల కమిటీ అధ్యక్షుడు ,సభ్యులు బి .మద్దిలేటి,యం.మాల కొండారెడ్డి,రామాంజనేయులు,బి.మధు చక్రవర్తిఈడిగ వెంకటేశ్వర్లు,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 4 వ తేదీ ఉదయం బేతంచెర్ల పట్టణంలో శ్రీ కృష్ణుడిని కొలువు తీర్చి, సెప్టెంబర్ 6 వ తేదీ న ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బేతంచర్ల కమిటీ అధ్యక్షుడు బి.మద్దిలేటి తెలిపారు.



# తండ్రి భార్యతో గొడవపడి వ్యక్తి ఆత్మహత్య.





**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 18 (నంది పత్రిక):** మండలంలోని బి నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన మధు కృష్ణ (28) అనే వ్యక్తి తండ్రి, భార్యతో గొడవపడి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు మధు కృష్ణ మద్యానికి బానిసై దాదాపు తాను చేసిన రూ 10 లక్షలు అప్పు తీర్చడానికి తనకున్న ఆస్తిని అమ్ముకోవడానికి తండ్రి అడ్డు చెప్పడంతో గొడవపడ్డారన్నారు. అలాగే అతని కుమారుడు ,కుమార్తె తండ్రి దగ్గర భోజనం చేస్తుండగా ఇద్దరి పిల్లలను మందలించాడన్నారు. భార్య సుకన్య మీ నాన్న దగ్గర మనవడు, మనవరాలు అన్నం తినడం తప్పు అని మందలించడంతో తననే అంటారా అని తీవ్ర మనస్తాపం చెంది గడ్డి మందు తాగాడన్నారు. అతని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రుద్రవరం108 వాహనంలో ప్రథమ చికిత్స అనంతరం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడన్నారు. మృతుని అన్న మధు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు.

## బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

**బేతంచెర్ల ఆగస్టు 18 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణం లోని రైతు సంఘం కార్యాలయం నందు సిహెచ్.మద్దిలేటి స్వామిఅధ్యక్షతన రైతులతో సమావేశం జరిగింది.ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.లంకా సుబ్బ రాయుడు,రైతు సంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి & జిల్లా సహాయ కార్యదర్శి పి.రామ మోహన్ లు హాజరై,మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలోని అన్ని గ్రామాలలో జులై లో కురిసిన అర కొర వర్షానికి రైతులు విత్తనాలు వేశారు. ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు వేసినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా,సరైన వర్షాలు లేక,వేసిన పంటలు ఎండిపోతున్నాయి.ఇప్పటికే కంది,కొర్ర,మొక్కజొన్న,ఆముదము, సజ్జ,తదితర పంటలు పూర్తిగా వాడిపోయాయి.ఎండి పోతున్నాయి.రైతులు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు.మండలంలోని కుంటలలో,చెరువులలో నీరు లేక,మూగ జీవాలు,పశు పక్షాదులు అల మటిస్తున్నాయి. పశు వులకు, మేకలకు,గొర్రెలకు,మేపులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎలినీనో ప్రభావంతో మండలంలో లోటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి, బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి,రైతులకు ఆర్థిక సహాయం అందించ వలెనని, రుణాలు మాఫీ చేయాలని, పశుగ్రాసం ఏర్పాటు చేసి,సబ్సిడీ కింద రైతులకు రుణాలు అందివ్వాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డలో వైయస్సార్ విగ్రహానికి నల్ల రంగు వేయడానికి మాజీ ఎమ్మెల్యే గంగుల నానికి ఎలాంటి సంబంధం లేదు -స్పష్టం చేసిన ఆళ్లగడ్డ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ - పలచాని మల్లికార్జున రెడ్డి

**ఆళ్లగడ్డ, ప్రతినిధి ఆగస్టు 18 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నల్ల రంగు పూసిన విషయంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (గంగుల నాని) కి ఎలాంటి సంబంధం లేదని ఆళ్లగడ్డ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మంగళవారం ఆళ్లగడ్డలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిద్ధం రెడ్డి రమణారెడ్డి తమ కుటుంబ సమస్యలను పార్టీకి ఆపాదించే ప్రయత్నంలో విగ్రహానికి రంగు వేసినట్లు ఆరోపించారు. సిద్ధం రెడ్డి అక్కిరెడ్డిది ఉయ్యాలవాడ మండలం రూపనగుడి గ్రామం కాదా ఆయనకు భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు1990కి ముందు సిద్దంరెడ్డి అక్కిరెడ్డి రూపనగుడిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ వ్యవసాయమార్కెట్ యార్డు మాజీ చైర్మన్ స్వర్గీయ వలచానిబాలిరెడ్డి స్వంత అక్క భర్త అక్కిరెడ్డి అని తెలియేజేశారు. 1990కి ముందు అక్కిరెడ్డి పెద్ద కుమారుడు భాస్కరరెడ్డి వ్యవసాయంలో పలచానిబాలిరెడ్డికి చేదోడు వాదోడుగా ఉండే వారన్నారు. 1991లో పలచానిబాలిరెడ్డి. సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి, ఇంజేటిరంగేశ్వరరెడ్డి. కానాల చిన్ననాగిరెడ్డిలు వలుగురు కలిసి ఒక వ్యాపార సంస్థ ఏర్పాటుచేసుకున్నారన్నారు. పలచానిబాలిరెడ్డి ఇంటిలో చాలా రోజులుగా సిద్ధంరెడ్డి భాస్కరరెడ్డి ఉండటంతో ఆయన తండ్రి సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి ఖాళీగా ఉన్నారని 1991లో సిద్దంరెడ్డి అక్కిరెడ్డిని వ్యాపారంలో భాగస్వామిగా చేర్చుకున్నారన్నారు. వ్యాపారంలో ఒకరిగా చేర్చుకోవడం వల్ల 1991 నుంచి2018 వరకు ఒకటిగా ఉండి 2018లో వ్యాపారంలో నలుగురు విడిపోయారన్నారు. ఈ క్రమంలో సిద్దంరెడ్డి అక్కిరెడ్డికి సంబంధించిన ఆస్తులకు పలచానిబాలిరెడ్డి కుమారులు వారికి సంబంధించిన ఆస్తులు వ్యాపార సంస్థలు విభజించిన ప్రకారం ఎవరి వాటా ఎవరికి వారికి రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. సిద్దంరెడ్డి అక్కిరెడ్డికి రావాల్సిన వాటాను వారికి రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఇలా నలుగురు వ్యాపారపరంగా విడిపోయి ఎవరి వాటాను వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా2020 మంచి సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి చిన్నకుమారుడు సిద్దంరెడ్డిరమణారెడ్డికి తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆయన చదువుకునే సమయం నుంచి ఆయన తండ్రికి, ఇంటిలో కుటుంబసభ్యులకు కనిపించలేదన్నారు. బెంగళూరులో చదువుకుని ఉద్యోగం పొంది ఏరోజు కుటుంబాన్ని పట్టించుకోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో భాస్కరరెడ్డి కుటుంబానికి అన్నితానై వ్యవహరించారన్నారు. భాస్కరరెడ్డిపై ఆధారపడిన పెద్దాయన అక్కిరెడ్డి తాను భాస్కరరెడ్డి వద్ద ఉన్నందున తనకు చెందిన ఆస్తులన్ని భాస్కరరెడ్డికి చెందుతాయని తెలపగా2021లో రమణారెడ్డి కోర్టులో తమపై కేసు వేయగా కౌంటర్ దాఖలు చేశామన్నారు. ఈ క్రమంలో సిద్ధంరెడ్డి అక్కిరెడ్డి కేసుకు సంబంధించి వివరణ ఇచ్చారన్నారు. కేవిట్ కు తాము ఇచ్చిన సమాధానం తప్పు అయితే కోర్టు ఊరక ఉంటుందా అన్ని ప్రశ్నించారు. 2020 మంచి నేటివరకు సామాజిక మాధ్యమాల ద్వారా తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తాము ఇప్పటివరకు రమణారెడ్డికి సంబంధించి ఏమి మాట్లాడలేదన్నారు. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి డాక్యుమెంట్లతో సహా ఆధారాలు చూపించేందుకు సిద్దమన్నారు. ఈ అంశం పై పోలీస్ స్టేషన్లలో తమపై ఎలాంటి కేసులు లేవని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డలో వైఎస్ఆర్ విగ్రహానికి నల్లరంగు పూయడం, అంతకు ముందు జరిగిన ఆస్తివ్యవహారాలు, తదితర ఘటనలపై గంగుల బ్రిజేంద్రారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తాము నలుగురు భాగస్తులు కలిసికట్టుగా ఆస్తిని పంచుకున్నారని. వైకాపా పార్టీని, గంగుల బ్రిజేంద్రారెడ్డిని ఎందుకు వివాదాల్లోకి లాగుతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలచాని లోకేశ్వర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ వారిగా ఫొటో, ఓటర్ల జాబితా ప్రచురణకు సన్నద్ధత ఉండాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన మరియు ప్రచురణ కార్యక్రమం పూర్తి చేయాలి**

**జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలి**

**పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 18(నంది పత్రిక):** మునిసిపాలిటీ వారిగా వారీగా ఫొటో ఓటర్ల జాబితాల ప్రచురణకు అవసరమైన సన్నద్ధత చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆరు నియోజకవర్గ మున్సిపాలిటీ అధి కారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోనే కలెక్టర్ ఛాంబర్ నందు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ, త్రాగునీటి సరఫరా కొరకు చేపట్టవలసిన చర్యలు, పరిశుభ్రత పై జెడ్పి సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని లలితా బాయి, ఆరు మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు అన్ని మున్సిపాలిటీలో వార్డుల వారీగా ఫోటో, ఓటర్ల జాబితాను సిద్ధం చేసి 03-09-26 వ తేదీన సంబంధిత కార్యాలయాల్లో ప్రచురించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల పరిశీలన మరియు ప్రచురణ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అందుకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కార్యక్రమం 18.08.2026 నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి సరఫరాపై మందస్తు చర్యలు తీసుకొని ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పగడ్బందీగా చేపట్టాలని స్వచ్ఛతపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు.

# కలుషితం అవుతున్న "కుందూ"

**కలుషిత నీటితో వేలాది చేపలు మృతి.**

**పాల డైరీ,ఆసుపత్రి,పైపుల ఫ్యాక్టరీ వ్యర్థాలు కలుస్తున్నాయా.**

**ఫ్యాక్టరీలనుంచి వచ్చే వాసనతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.**

**జాడ లేని పొల్యూషన్ బోర్డు అధికారులు.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో డబ్బు,రాజకీయ పలుకుబడి,ధైర్యం ఉంటే చాలు ఏమి చేసినా ఎవరు అడిగేవారు కనిపించడం లేదు.ప్రజల ప్రాణాలతో,పర్యావరణంతో చాలగాటమాడుతున్నా అధికారులు,నేతల అండదండలతో ఇష్టారాజ్యంగా మారిపోయింది.వందల గ్రామ ప్రజలకు సాగు,త్రాగు నీరుగా ఉన్న కుందూ నది కలుషితం కావడంతో చేపలు మృతి చెందాయని కోవెలకుంట్ల మండలం జోలదరాశి గ్రామస్తులు, రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.ప్రతి ఏటా కుందూ నది కలుషితం అవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.బడా బాబులా వ్యాపారాలకు సంబంధించిన వాటి నుంచి వ్యర్థాలు కుందూ లో కలుస్తున్న విషయం చిన్న పిల్ల వాడిని అడిగినా చెపుతారు కానీ అధికారులు మాత్రం మా దృష్టికి రాలేదని చెప్పడం విశేషం.ప్రతి నెల భారీ మామూళ్లు ముట్టుతుండడంతో అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే నంద్యాల నియోజకవర్గంలో కుందూ నది మీద కొన్ని గ్రామాల ప్రజలు,రైతులు సాగు,త్రాగునీరు పై ఆధారపడి జీవిస్తున్నారు.కుందూ నది పూడికలు,ఆక్రమణలతో కుచించుకొని పోయింది.నంద్యాల నియోజకవర్గంలో పలు గ్రామ ప్రజలు మంచినీటికి కుందూ నీటినే కొన్నేళ్లుగా వాడుతున్నారు.కుందూ సమీప ప్రాంతాల్లో రైతన్నలు పంటలు పండించడానికి కుందూ నది నీటినే వాడుకుంటున్నారు.కుందూ పూడికలు,లోతు,వెడల్పు చేయాలని,కొన్ని ప్రాంతాల్లో బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా ప్రజలు,రైతులు కోరుతున్నారు.కుందూ ను పరిరక్షించుకోవడానికి వైసిపి ప్రభుత్వ హయంలో ఎంపీ, ఎమ్మెల్యే లు కుందూ వెంట తిరిగి కుందూ నది కి నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందించారు.అప్పట్లో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసినప్పటికీ కొంత మేర కుందూ నది ఆక్రమణలు,లోతు,వెడల్పు చేశారు.సరైన నిధులు రాకపోవడంతో కుందూ పరిస్థితి యధావిధిగా మారిపోయింది.ఈ ఏడాది వర్షాలు కురవకపోవడం తో త్రాగు,సాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయం కు భారీ వరద నీరు చేరడంతో క్రిందికి నీరు వదిలేశారు.ఈ నేపథ్యంలోనే కుందూ నదికి కూడా కాసింత నీరు చేరుకుంది.కుందూ కు నీరు వస్తుంది అని ఆశపడ్డ గ్రామప్రజలకు కుందూ నీరు కలుషితం కావడంతో వందలాది చేపలు మృతి చెందాయి.చేపలు కళ్ళ ఎదుటే మృతి చెందడంతో కుందూ లో ప్రవహిస్తున్న నీటిని త్రాగాలన్నా,పంటలకు నీటిని తీసుకోవాలన్న భయపడే పరిస్థితి నెలకొంది.అసలే వర్షాలు లేక కుందూ కు కాసింత నీరు వస్తె అదికూడా కలుషితం కావడానికి కారణం అందరికీ తెలిసిన సైలెంట్ గా ఉండడం విశేషం.కోవెలకుంట్ల మండలం జోలదరాశి వద్ద కుందూ నదిలో చేపలు రెండురోజుల క్రితం మృతిచెందడంతో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.కొందరు రైతులు మీడియా తో మాట్లాడుతూ మీకు అన్ని తెలుసు మాకు ప్రతి ఏటా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నాం.కుందూ నది కలుషితం కావడానికి ప్రధాన కారణం ఒక ఆసుపత్రి,ఒక పాల డైరీ,ఒక పైపుల ఫ్యాక్టరీ నుంచి వ్యర్థాలు కుందూ లో కలుస్తున్నాయి అధికారుల వద్ద మొరపెట్టుకున్నా కనుకరించడం లేదన్నారు.అటువైపు వెళ్లాలంటేనే భయమేస్తుంది,ఎప్పుడు వాసన వస్తుండడంతో ఊపిరితిత్తుల వ్యాధులకు గురవుతున్నామని ఆరోపించారు.పొల్యూషన్ బోర్డు అధికారులు నంద్యాలలో లేకపోవడంతో కర్నూలు లో ఉన్న అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పలితం లేదని వాపోయారు.ప్రతి నెల మామూళ్ల మత్తులో మునుగుతు ప్రజలు,రైతుల కష్టాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.నంద్యాల పేరుకే జిల్లా కానీ పెద్ద,పెద్ద అధికారులు ఉన్నా పలితం లేదని ప్రతి ఏటా కుందూ నది కలుషిత నీటిని త్రాగి రోగాలు పాలు కావడమే మేము చేసుకున్న పాపం అని కొందరు రైతులు కంట నీరు పెట్టుకున్నారు.గతంలో కూడా పత్రికల్లో సాక్ష్యాధారాలతో సహా భూమి లోపల పైపులు ఏర్పాటు చేసి వారి వ్యాపార సంస్థల్లో నుంచి వచ్చే వ్యర్థాలు కుందూ లో కలిసే విధంగా ఏర్పాటుచేసుకున్నారని ప్రచార సాధనాల్లో వచ్చినా అధికారుల్లో చలనం లేదన్నారు.కుందూ నది లో చేపల స్తానంలో ప్రజలు ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.కుందూ నది పరివాహక ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని చేపల మాదిరి ప్రజల ప్రాణాలు పోకముందే కుందూ నది కలుషితం కాకుండా అధికారులు,రాజకీయ నాయకులు చూస్తారని ఆశిద్దాం.



# నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 18(నంది పత్రిక):-** నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్‌స్టేషన్ల వారీగా నమోదైన పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్షించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నివారణకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోలీస్ యాప్‌లు, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రాపర్టీ నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించాలని ఆదేశించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలను నేర నియంత్రణలో భాగస్వాములను చేయాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎస్. ఖాదర్ భాషా, నంద్యాల సబ్‌డివిజన్ ఏఎస్పీ సుస్మిత, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రామాంజినాయక్, శ్రీనివాసరావుతో పాటు జిల్లాలోని స్టేషన్ హౌస్ అధికారులు పాల్గొన్నారు.



# "ఇంటింటికీ తెలుగుదేశం నంద్యాల నుంచి సుపరిపాలనకు తొలి అడుగు





## ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్న టీడీపీ ప్రభుత్వం ఎన్ .ఎం.డి.ఫిరోజ్"

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 18 ( నంది పత్రిక )** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 39వ వార్డు విక్టోరియా రీడింగ్ రూమ్ నుంచి డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఇంటింటికీ వెళ్లి, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అలాగే ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ, "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా నంద్యాల ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరుగుతోందన్నారు.చంద్రన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారికి ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. గతంలో నంద్యాల ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలు క్రమంగా పరిష్కారమవుతున్నాయని, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిపై ప్రతి కుటుంబంలో నమ్మకం పెరుగుతోందన్నారు. నంద్యాలలో రాష్ట్ర మంత్రి ఫరూక్ , కూటమి ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ గడుపాటి నారాయణ స్వామి, వార్డు ఇంచార్జ్ షేక్ జాకీర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందా నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# సొంత నిధులతో పాఠశాలలో మౌలిక వసతులు




**పోరుమామిళ్ల, ఆగస్టు 18: ( నంది పత్రిక)**మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పోరుమామిళ్ల మెయిన్ పాఠశాలకు గత సంవత్సరం జరిగిన బదిలీలలో వచ్చిన ఉపాధ్యాయుడు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి పాఠశాలకు అత్యవసరమైన మౌలిక వసతులను తన సొంత నిధులు 30000 వరకు ఖర్చు చేసి హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్, కుళాయిలు, గ్రౌండ్ లెవెలింగ్ కోసం, ఇంకుడు గుంత కొరకు ఖర్చు చేయడం జరిగింది. పాఠశాలలో గ్రీనరీ కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే దాతల సహాయంతో 17000 తో సౌండ్ సిస్టం మరియు 15000 లతో బీరువా మరియు కుర్చీలు పాఠశాలకు సమకూర్చటం జరిగినది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయురాలు కల్లూరి మాధవి గార్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి చక్కని విద్యను అందించడంతోపాటు పాఠశాల మౌలిక అవసరాలలో భాగస్వామి అవ్వడమే కాకుండా, తన మిత్ర బృందం ద్వారా పాఠశాలకు కావలసిన వసతులు సమకూర్చినందులకు దాతలను మరియు పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.

# పెండింగ్ అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ సేవల పురోగతిపై సమీక్ష

**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 18 నంది పత్రిక :** ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని మండలాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ, ప్రజా సేవలకు సంబంధించి 12 ప్రధాన ప్రమాణికాల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా రిజిస్ట్రార్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, భూసర్వే పునఃపరిశీలన, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూముల బదలాయింపులు, 22-ఏ కేసులు, చుక్కల భూములు, భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, ఇతర సామూహిక సమస్యలు, జెడ్పెచ్‌డీసీ భూములు, ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులు, భూముల డిజిటలీకరణ తదితర అంశాలపై మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు. సమావేశంలో చర్చించిన అంశాల జాబితాలో ప్రజా ఫిర్యాదులు, పునఃసర్వే, 22-ఏ కేసులు, భూసేకరణ, భూముల కేటాయింపు, ఐవీఆర్ఎస్, జెడ్పెచ్‌డీసీ, డిజిటలీకరణ తదితర అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సేవలకు సంబంధించిన 12 ప్రధాన అంశాలపై ప్రతి నెలా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి, పురోగతిని పరిశీలిస్తామన్నారు. జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న దశలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పునఃసర్వేకు అనుకూలమైన 710 గ్రామాలు ఉండగా, వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నట్లు సమావేశ నివేదికలో పేర్కొన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కేవలం పరిష్కరించినట్లు చూపకుండా ఫిర్యాదుదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంపై సమావేశ నివేదికలో ముందస్తు, అనంతర పరిశీలనల వివరాలను కూడా నమోదు చేశారు. 22-ఏ జాబితాలో తప్పుగా నమోదైన భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దాలని, అర్హులైన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని తప్పు నమోదులను తొలగించడం ద్వారా 432 మందికి సంబంధించిన 674.79 ఎకరాల భూములకు పరిష్కారం లభించినట్లు తెలిపారు.జెడ్ హెచ్డీసీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన లోపాలను వెంటనే సరిచేసి పంపాలని సూచించారు. సంబంధిత ప్రతిపాదనల్లో కుల ధ్రువపత్రాలు, కుటుంబ సభ్యుల సమ్మతి, ఇతర పత్రాల లోపాలను గుర్తించి త్వరగా సరిచేయాలని ఇప్పటికే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. భూసేకరణ, ప్రభుత్వ భూముల కేటాయింపు అంశాల్లో పెండింగ్ ప్రతిపాదనలను వేగంగా పరిష్కరించి, అవసరమైన నివేదికలను ఉన్నతాధికారులకు సకాలంలో పంపాలని కలెక్టర్ ఆదేశించారు. రాజోలి జలాశయ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పరిహారం చెల్లింపుల కోసం నిధుల అవసరంపై ప్రతిపాదన ప్రభుత్వానికి పంపిన వివరాలను కూడా సమావేశంలో పరిశీలించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల ప్రక్రియలో అర్హులైన వారికి త్వరితగతిన పాస్‌పుస్తకాలు అందేలా, అవసరమైన మార్పులు, సవరణలు, వారసత్వ మార్పులు, ఉపవిభజనలు, డిజిటల్ సంతకాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పాస్‌పుస్తకాల ప్రక్రియకు సంబంధించి మండలాల వారీగా పురోగతి, పెండింగ్ వివరాలను పరిశీలించారు.పీజీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించిన అర్జీలను ముందస్తు, అనంతర పరిశీలనలకు లోబరచి, ఫిర్యాదుదారుల సంతృప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.ఐవీఆర్ఎస్‌పై సమీక్షిస్తూ, రెవెన్యూ సేవలు, పునఃసర్వే తదితర అంశాలపై ప్రజల నుంచి అందుతున్న అభిప్రాయాలను నిరంతరం పరిశీలించాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వస్తున్న ప్రతికూల స్పందనలకు కారణాలను గుర్తించి సరిదిద్దాలని కలెక్టర్ సూచించారు.అన్ని రెవెన్యూ సేవల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు అవసరమైన సేవలు నిర్ణీత సమయంలో అందేలా సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తదుపరి నెలవారీ సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు హాజరై తమ పరిధిలోని ప్రజా సేవల పురోగతి, పెండింగ్ అంశాల వివరాలను సమర్పించారు



# వివాహ వార్షికోత్సవం.. సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన రమణారెడ్డి దంపతులు



**కలసపాడు, ఆగస్టు 18:(నంది పత్రిక )**వివాహ వార్షికోత్సవాన్ని ఆర్భాటంగా కాకుండా సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ తెల్లపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత గూడపురెడ్డి రమణారెడ్డి దంపతులు ఆదర్శంగా నిలిచారు. తమ రెండవ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం స్థానికులు, గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి దంపతులు మాట్లాడుతూ.. వివాహ వార్షికోత్సవాలు, జన్మదిన వేడుకలు వంటి శుభకార్యాలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించినప్పుడే వాటికి నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. నలుగురికి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రమణారెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్సీ అక్రమాలపై సమాధానం చెప్పకుండా దాటవేత: మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, ఆగస్టు 18 :(నంది పత్రిక )**వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మాజీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.శాసనమండలిలో డీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై సమాధానం చెప్పకుండా అధికార పక్ష నేతలు ఇతర అంశాలను ప్రస్తావిస్తూ మాట్లాడటం చూస్తుంటే, డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని ఆయన అన్నారు.డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని బాధిత అభ్యర్థి, ఆర్చేరి గోల్డ్ మెడలిస్ట్ దుర్గయ్య ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి సవాల్ చేశారని తెలిపారు. అక్రమాలను నిరూపిస్తానని బాధిత అభ్యర్థి స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై కూడా నాగార్జున్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వివేకానందరెడ్డి హత్య జరిగిందని, అప్పట్లో అసలైన దోషులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో, కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఇప్పటికైనా అసలైన దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివేకానందరెడ్డి బతికి ఉంటే వైఎస్సార్‌సీపీకి బలమైన నాయకుడిగా ఉండేవారని, ఆయన హత్యతో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జగన్‌పై 'గొడ్డలి పార్టీ' వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారం చేజిక్కించుకున్న చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసని నాగార్జున్ రెడ్డి అన్నారు. 'వెన్నుపోటు పార్టీ' ఎవరిదో, 'గొడ్డలి పార్టీ' ఎవరిదో ప్రజలందరికీ తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు పారదర్శకంగా చేపట్టాలి..!

## డీఆర్వో కె. మల్లికార్జునుడు

**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 18: నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామపంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మల్లికార్జునుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై.. జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డీపీవో రామచంద్ర, మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో డిఆర్వో మల్లికార్జునుడు సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలను చక్కటి ప్రణాళికతో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల సిబ్బంది నియామకం, ఎన్నికలకు సంబంధించిన సామగ్రి, ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ తదితర ప్రక్రియలను



త్వరితగతిన చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆగస్టు 18 నుంచి 22 వరకు ఇంటింటి సర్వే, ఆగస్టు 23, 24 తేదీల్లో ఓటర్ల గుర్తింపు, ఆగస్టు 25న ముసాయిదా జాబితాల ప్రచురణ, ఆగస్టు 26 నుంచి 28 వరకు అభ్యంతరాల స్వీకరణ చేపట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు అభ్యంతరాల పరిశీలన, తుది నిర్ణయం, సెప్టెంబర్ 3 నుంచి 6 వరకు గ్రామసభలో జాబితాల ధ్రువీకరణ, సెప్టెంబర్ 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీకి ప్రత్యేక గుర్తింపు అధికారిని నియమించి, ఇతర శాఖల జాబితాలతో వివరాలను సరిపోల్చి పరిశీలించాలని డీఆర్వో సూచించారు. ఓటర్ల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను ఎరుపు బాల్‌పాయింట్ పెన్‌తో స్పష్టంగా గుర్తించాలని తెలిపారు. పేరు చేర్పు కోసం ఫారం-2, అభ్యంతరాలకు ఫారం-3, స్వయంగా తన పేరుపై అభ్యంతరం తెలిపేందుకు ఫారం-4 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్ణీత గడువులో తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు



**బనగానపల్లె ఆగష్టు18నందిపత్రిక** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పుట్టినరోజును మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఉదయం నుండి ఆయన గృహంలో సందడి నెలకొంది పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ప్రియదర్శిని వృద్ధుల ఆశ్రమం నందు కాంట్రాక్టర్ కంబగిరి ఆధ్వర్యంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను జరిపారు. సతీమణి జయమ్మ పాలు,బ్రెడ్లు పంపిణీతో చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం లో బూత్ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి,ఆయిల్ జగదీశ్వర్ రెడ్డి,ఆకుల జస్వంత్ రెడ్డి,సుధాకర్,చెరువుపల్లి గని ,సురేష్, పుల్లయ్య, నాగయ్య,రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో 2.1 కిలోల గంజాయి పట్టివేత.. ఐదుగురు అరెస్ట్



**బద్వేల్, ఆగస్టు 18: (నంది పత్రిక)** బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద పోలీసులు తనిఖీలు నిర్వహించి 2.1 కిలోల గంజాయి, రూ.6,000 నగదు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. రమణయ్య తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కిలో రూ.6,000 చొప్పున ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకుని 250 గ్రాముల చొప్పున గంజాయిని తూకం వేసి విక్రయిస్తుండగా నిందితులను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై (ఎన్ డి పి ఎస్) చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఇద్దరు నిందితులపై గతంలోనూ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి.

## కమిషనర్ ఎం. జయకృష్ణ.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక** ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో ప్రజల నుండి అందే పిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను మంగళవారం ఉదయం కమీషనర్ పరిశీలించారు. ముందుగా చేపల మార్కెట్ ను పరిశీలించి దుర్వాసన రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ వ్యాపారులను ఆదేశించారు. లీలా మహల్ సమీపంలో ఉన్న జంతు వధశాలను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. జంతు వధశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినాయక సాగర్ వద్ద గల చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. శ్రీపురం కాలనీలో డ్రైనేజి కాలువలను పరిశీలించి, చెత్తచెదారం లేకుండా శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. డ్రైనేజి కాలువలు లేని ప్రాంతాల్లో తాత్కాలిక కాలువలు ఏర్పాటు చేసి మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని తెలిపారు. మెడిగో హాస్పిటల్ వీధిలో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశీలించి వారి సిబ్బందితో సమన్వయం చేసుకుని మెరుగ్గా పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.



# దేశంలోనే ప్రతిష్టాత్మకంగా "స్టార్ట్‌అప్ కడప"..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 18 నంది పత్రిక** యువతలోని సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో భారతదేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన "స్టార్ట్‌అప్ కడప" ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "స్టార్ట్‌అప్ కడప" నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో కలిసి పరిశీలించారు.ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్‌అప్" అనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. యువతలో కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, వాటిని వ్యాపార అవకాశాలుగా మలచేందుకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారం అందించడం కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు.అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, పనిచేసుకునే ప్రదేశాలు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాలు, వ్యాపార సలహా సేవలు తదితర వసతులతో ఈ కేంద్రం అందుబాటులోకి రానుందని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి పొందేవారు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇది ఒకే వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతి ఏడాది... 100 వరకు వివిధ రంగాలకు చెందిన కొత్త స్టార్ట్ అప్ సంస్థలను ఏర్పాటు చేసే దిశగా ఈ సెంటర్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సహకారాన్ని అందిస్తుందన్నారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు, ఉద్యానవన, సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఆఫీస్ ఇంటీరియర్ సెటప్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. సమీక్షలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, కాంట్రాక్టర్లు, ప్రాజెక్టు రూపకర్తలు, ఏడిపీ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.




# అమానుష ఘటనపై వెంటనే స్పందించిన పోలీస్ యంత్రాంగం.



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు గ్రామంలో తొమ్మిదేళ్ల చిన్నారిపై జరిగిన అమానుష ఘటనపై డీఎస్పీ ఆద్వర్యంలో ఆత్మకూరు పోలీసులు అత్యంత వేగంగా, సమర్థవంతంగా స్పందించారు. కేవలం అంగట్లో దొంగతనం చేసిందనే తీవ్ర అనుమానంతో చిన్నారిని అక్రమంగా నిర్బంధించి, తాడుతో కట్టేసి హింసించిన నిందితుల ఆటకట్టించారు.ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే చిన్నారి తల్లి కడమంచి గంగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో ఆత్మకూరు అర్బన్ సీఐ, ఎస్ ఐ లు మరియు సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. కేసు తీవ్రతను గుర్తించిన పోలీసులు, నిందితులు పరారవ్వక ముందే గంటల వ్యవధిలోనే పక్కా సమాచారంతో మెరుపు దాడి చేశారు. కురుకుంద రోడ్డులోని ఇటుకల బట్టీ దగ్గర దాక్కున్న ప్రధాన నిందితులు రాజు నాయక్ ( ఏ 1), మల్లు నాయక్ ( ఏ2)లను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు తొమ్మిదేళ్ల మైనర్ బాలిక కావడం, పైగా బాలిక గుర్తింపు బయటపడేలా వీడియో చిత్రీకరించడాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు... నిందితులపై బి ఎన్ ఎస్ సెక్షన్లతో పాటు జువైనల్ జస్టిస్ ( జె జె ) యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, వారిని కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఘటన జరిగిన వెంటనే నిందితులను అరెస్ట్ చేసి, చిన్నారి కుటుంబానికి అండగా నిలిచిన ఆత్మకూరు పోలీసుల తక్షణ చర్యలపై స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, బాధితురాలు మైనర్ కావడంతో ఆమె ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

# మహానంది లో ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ పూజలు

**మహానంది, ఆగస్టు 18 (నంది పత్రిక ):-** మహానంది పుణ్యక్షేత్రంలో ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ తేన్ మెల్లీ పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారి దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఆలయ సూపర్డెంట్ శశిధర్ రెడ్డి, అర్చకులు ధర్మతేజలు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వస్త్రాలు సమర్పించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఆదిమల్లయ్య, డీఆర్వో హైమావతి, ఎఫ్బిఓ రాణా ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం**
**గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం అమలు**
**సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు**
**బీసీలకిచ్చిన మరో హామీని నిలబెట్టుకున్న కూటమి**
**రిజర్వేషన్లతో బీసీలకు మరిన్ని పదవులు**
**బీసీలపై కక్షగట్టిన జగన్**
**బీసీ రిజర్వేషన్లకు 10 శాతం కోత**
**వైసీపీ నిర్వాకంతో 16,800 పదవులకు దూరమైన బీసీలు**
**బీసీలకు రాజకీయ గుర్తింపునిచ్చిన టీడీపీ**
**సీఎం చంద్రబాబు రాకతో మరోసారి మంచిరోజులు ప్రారంభం**
**సంక్షేమ దన్నుతో బీసీలకు ఆర్థిక భరోసా : మంత్రి సవిత**

**అమరావతి బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక:** 'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.1/3 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించామన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నామన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు. తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు.

**బీసీలను ప్రోత్సహించిన టీడీపీ** బీసీలను రాజకీయంగా ప్రోత్సహించిన పార్టీ టీడీపీయేనని మంత్రి సవిత తెలిపారు. నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న కీలకమైన బీసీ నాయకులందరూ టీడీపీ ప్రోత్సహించనవారేనన్నారు. కింజరాపు ఎర్రన్నాయుడు, దేవేందర్ గౌడ్, కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తన తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి వంటి ఎందరో బీసీ నేతలు అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు ప్రోత్సహంతో రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని మంత్రి సవిత తెలిపారు.

**బీసీ రిజర్వేషన్లకు జగన్ కోత** సీఎం చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బీసీలకు మేలు చేసేలా పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షపాతమేనని జగన్ కక్షగట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లలో కోత పెట్టి 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందన్నారు. రిజర్వేషన్లలో కోత వల్ల 16,800 పదవులకు బీసీలు దూరమయ్యారన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి నారా లోకేశ్ తన పాదయాత్రలో గుర్తించారన్నారు. అధికారంలోకి రాగానే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీలకు రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లును రూపొందించామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయనున్నామన్నారు. బీసీలకు మరోసారి రాజకీయ పట్టం కల్పిస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

**కూటమి రాకతో బీసీలకు సంక్షేమ దన్ను** సీఎం చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయని మంత్రి సవిత తెలిపారు. సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, బీసీలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత బీసీలకు మొదటి బడ్జెట్



లో రూ.39 వేల కోట్లు, రెండో బడ్జెట్ లో రూ.47 వేలు కోట్లు, మూడో బడ్జెట్ లో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని గుర్తు చేశారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. గీత కార్మికులకు మద్యంషాపులు, బార్లు కేటాయింపుల్లోనూ 10 శాతం మేర కేటాయించామన్నారు. మద్యం షాపుల లైసెన్స్ లో 50 శాతం రాయితీ ఇచ్చామన్నారు. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33 శాతం మేర రిజర్వేషన్లు, 50 శాతం మేర సినరేజీ మినహాయింపు ఇచ్చామన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. 62,541 నేతన్నలకు 200లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 85,940 మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 71,536 మంది చేనేతలకు నేతన్నల సేవలో పథకం వర్తింప జేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా చేనేతలకు మేలు కలుగజేయాలన్న సంకల్పంతో నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2024-26 మధ్య 15.67 లక్షల బీసీ లబ్ధిదారులకు రూ.15,588.64 కోట్లు చెల్లించామన్నారు. తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల చొప్పున 10.46 లక్షల మంది బీసీ విద్యార్థులకు రూ.1,360.61 కోట్లు అందజేశామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంలో భాగంగా 40,610 మంది ఆటో డ్రైవర్లకు రూ.60.91 కోట్లు కేటాయించామన్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగకూడదన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు కూటమి ప్రభుత్వం అదనంగా రూ. 20 వేలు రాయితీ అందజేస్తోందన్నారు. తల్లికివందనం, ఫ్రీ బస్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఉచిత ఇసుక, పెన్షన్లు ఇలా ప్రభుత్వ పథకాలన్నింటిలోనూ ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని మంత్రి సవిత తెలిపారు.

## మహానందిలో ఈనెల 21న వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**మహానంది ఆగస్టు 18 (నంది పత్రిక ):-** శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల వాస్తవ్యులు అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతుల ప్రత్యేక ఆర్థిక సహకారంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ వ్రతంలో పాల్గొనే మహిళలకు, దంపతులకు అవసరమైన సంప్రదాయ పూజా ద్రవ్యాలను ఆలయ పక్షాన ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు.వీటితో పాటు పూజలో పాల్గొన్న ముత్తైదువులకు దేవస్థానం తరపున ప్రత్యేకంగా 'ముత్తైదు వాయనం' సమర్పించనున్నట్లు భక్తులకు తెలియజేశారు. వరలక్ష్మి వ్రతం పూజలో పాల్గొనదలచిన భక్తులు ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:30 గంటలకల్లా ఆలయం లోని అభిషేక మండపంలో ఉండాలని సూచించారు. ఈ శ్రావణ శుక్రవారం నాటి సామూహిక వ్రత మహోత్సవంలో మహిళలు, దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని,అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

## పర్యాటకరంగ అభివృద్ధిలో డ్రైవర్ల పాత్ర కీలకం

### ఎంపీడీవో నూర్జహాన్ బేగం"



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 18, నంది పత్రిక** పర్యాటక అభివృద్ధిలో డ్రైవర్లు పాత్ర కీలకమని ఎంపీడీవో నూర్జహాన్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న డ్రైవర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అహోబిలంకి రావాల్సినటువంటి యాత్రికులు ఆళ్లగడ్డకు ముందుగా వచ్చి యిక్కడ నుంచి అహోబిలం వెళుతుంటారన్నారు. ఈ క్రమంలో డ్రైవర్లు శిక్షణగా ఉంటూ భక్తులను క్షేమంగా తీసుకెళ్లాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. జస్వంత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, అలాగే పర్యాటక ప్రాంతాల్లో స్థానికంగా ఉన్నటువంటి వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న టాక్సీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అహోబిలానికి వచ్చేటువంటి పర్యాటకులతో ఎలా ప్రవర్తించాలి వారికి అవసరమైనటువంటి సేవలను ఏ విధంగా అందించాలనేటువంటి అంశంపై తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, అలాగే టూరిజం హోటల్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ తిమ్మప్ప భార్గవి శివరామకృష్ణులు అవగాహన కల్పించారు.

## విద్యుత్ మోటర్లు చోరి

### అలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో రైతులకు చెందిన విద్యుత్ మోటర్లు చోరి గురిఅయిన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన కుమ్మరి స్వామికి చెందిన 2 లో విద్యుత్ మోటర్లు, పోత మహేష్ అనే రైతుకు చెందిన 1 పై విద్యుత్ మోటరు గుర్తుతెలియన వ్యక్తులు రాత్రిళ్లు దొంగిలించినట్లు తెలుస్తుంది. ఈ సంఘటన జరిగి సుమారు 10 రోజులు అయింది. మంగళవారం గ్రామంలోని కొంతమంది రైతులు బహిరంగా చర్చించుకోవడం గమనార్హం. ఈ విషయమై సంబంధిత రైతులను అడుగగా విద్యుత్ మోటార్లు దొంగలించడం వాస్తవమేనని బుధవారం పోలీసులకు పిర్యాదు చేస్తామని చెప్పారు.

## నీటి సంఘం చైర్మన్ ఎంపీక



**కొత్తపల్లి - నంది పత్రిక ;** కొత్తపల్లి గ్రామం కనికలమ్మ చెరువు నీటి సంఘం చైర్మన్ ఎంపిక కార్యక్రమం మండలంలోని గువ్వలకుంట్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు మంగళవారం మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన మల్లెల మహేశ్వర రెడ్డిని చైర్మన్, వైస్ చైర్మన్ గా కొత్తపల్లి గ్రామానికి చెందిన మినుగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. చెరువుల అభివృద్ధికార్య వీరి ద్వారా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డీఈఈ రామరావు, ఏఈ శివ, పీఎస్సీ చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకం పై వ్యవసాయ తాసిల్దార్ అధికారులతో జూన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 18 నంది పత్రిక:** జిల్లాలో ఏ రైతు అయినా పంటల భీమా పథకం తెలియదని చెబితే సంబంధిత ప్రాంతంలోని వ్యవసాయ శాఖాధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పంటల భీమా పథకంపై వ్యవసాయాధికారులు, తహశీల్దార్లతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్న కారణంగా పంటల భీమా పథకంలో నమోదయ్యేందుకు అర్హులైన ప్రతీ రైతుని నమోదు చేయాలన్నారు. పంటల భీమా పంటల భీమా పథకంపై రైతుసేవ కేంద్రాల పరిధిలో రైతులతో అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం వరి పంటకు పంటల భీమా పథకంలో నమోదుకు ప్రభుత్వం గడువు పొడిగించిందని, ఎకరాకు కేవలం 840 రూపాయల ప్రీమియం చెల్లించి రైతులు నమోదుకావచ్చున్నారు. జిల్లాలో 50 వేల హెక్టార్లకు గాను కేవలం 9 వేల హెక్టార్లలో మాత్రమే పంటల భీమా కు నమోదు కావడంపై జిల్లా కలెక్టర్ వ్యవసాయాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంటకు సంబంధించి పంటల భీమా పథకంలో నమోదు గడువు త్వరలో పూర్తికానున్న దృష్ట్యా అర్హులైన రైతులందరూ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటనలో రైతులను పంటల భీమా పథకంపై వివరాలను అడుగుతానని, ఏ రైతైనా పంటల భీమా గురించి తెలియదని చెబితే సంబంధిత వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులు కూడా భీమా పథకంలో అర్హులన్నారు. బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న రైతులు, కౌలు రైతల నుండి బ్యాంకర్లు రుణాల నుండి ప్రీమియం ను వసూలు చేస్తారన్నారు. మిగిలిన రైతులను పంటల భీమా పథకంలో నమోదు చేసేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా , వ్యవసాయాధికారులు, తహసీల్దార్లు, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా అధికారులు పరిష్కరించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ

**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 18 నంది పత్రిక:** పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కైకలూరు నియోజకవర్గ స్థాయిలో అందిన పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సంబంధింత శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గనికి సంబంధించి మే, 2026 నుండి ఇప్పటివరకు 318 అర్జీలు అందాయాలని, వాటిలో 97 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. 217 అర్జీలు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిష్కరించిన అర్జీలలో 3 రీఓపెన్ అయ్యాయని, వాటిలో 1 అర్జీ పరిష్కారమయ్యిందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను తప్పనిసరిగా నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారులు వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారుని కలిసిన ఫోటో ను తప్పనిసరిగా పిజిఆర్ఎస్ వెబ్సైటు లో అప్లోడ్ చేయాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఏలూరు ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, కైకలూరు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.



# భీమా పథకం తెలియదని చెబితే సంబంధిత వ్యవసాయ అధికారులపై చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 18 నంది పత్రిక:** జిల్లాలో ఏ రైతు అయినా పంటల భీమా పథకం తెలియదని చెబితే సంబంధిత ప్రాంతంలోని వ్యవసాయ శాఖాధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం పంటల భీమా పథకంపై వ్యవసాయాధికారులు, తహశీల్దార్లతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్న కారణంగా పంటల భీమా పథకంలో నమోదయ్యేందుకు అర్హులైన ప్రతీ రైతుని నమోదు చేయాలన్నారు. పంటల భీమా పంటల భీమా పథకంపై రైతుసేవ కేంద్రాల పరిధిలో రైతులతో అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం వరి పంటకు పంటల భీమా పథకంలో నమోదుకు ప్రభుత్వం గడువు పొడిగించిందని, ఎకరాకు కేవలం 840 రూపాయల ప్రీమియం చెల్లించి రైతులు నమోదుకావచ్చున్నారు. జిల్లాలో 50 వేల హెక్టార్లకు గాను కేవలం 9 వేల హెక్టార్లలో మాత్రమే పంటల భీమా కు నమోదు కావడంపై జిల్లా కలెక్టర్ వ్యవసాయాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంటకు సంబంధించి పంటల భీమా పథకంలో నమోదు గడువు త్వరలో పూర్తికానున్న దృష్ట్యా అర్హులైన రైతులందరూ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటనలో రైతులను పంటల భీమా పథకంపై వివరాలను అడుగుతానని, ఏ రైతైనా పంటల భీమా గురించి తెలియదని చెబితే సంబంధిత వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులు కూడా భీమా పథకంలో అర్హులన్నారు. బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న రైతులు, కౌలు రైతల నుండి బ్యాంకర్లు రుణాల నుండి ప్రీమియం ను వసూలు చేస్తారన్నారు. మిగిలిన రైతులను పంటల భీమా పథకంలో నమోదు చేసేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా , వ్యవసాయాధికారులు, తహసీల్దార్లు, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.



# గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేపడతాం

గిరిజన పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నామని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలను జీవో ఎంఎస్ నంబర్ 25 ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్‌లో భాగంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల అవసరం ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేసే అంశంపై చర్చించారు.



ఈ ప్రక్రియపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల నుంచి అభ్యంతరాలు, సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి వాటిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేపడుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాలు సహకరించి గిరిజన పాఠశాలల అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ సమావేశంలో ఏటీడీవో ఎం. ఉపేందర్, ఏసీఎంఓ డి. రాములు, ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్, వి. సారంగపాణి, డి. సారయ్య, ఈ. సురేందర్ రావుతో పాటు పీజీహెచ్ఎం అసోసియేషన్, టీఎస్‌డ బ్ల్యూటీయూ,పీఆర్‌టీయూ, టీడబ్ల్యూటీయూటీఎస్, యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఏటీఏ, టీఎస్‌టీఎఫ్, ఏటీఎఫ్, టీజీటీటీఎఫ్, డీటీఎఫ్, టీపీయూఎస్ తదితర ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీఆర్పీలు పాల్గొన్నారు.

# నార్లాపూర్ పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ నార్లాపూర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా రౌడీ, కేడిలుగా ఉన్న వ్యక్తులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి వారి యొక్క ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. అంతేకాక దర్యాప్తును త్వరితగరితన చేసి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చూడాలని సూచనలు చేశారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు మరియు విద్యార్థులకు



ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారిలో అవేర్నెస్ కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు. అదీకాక నార్లపూర్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో కలియతిరిగి పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని 5ఎస్ విధానం పాటించాలని సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆవిష్కరించారు. ఐతే ప్రజలంతా తమ వంతు బాధ్యతగా తమ గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పసర సీఐ దయాకర్, నార్లాపూర్ ఎస్ హెచ్ ఓ ఎస్ కమలాకర్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో పేదల పథకాలకు తూట్లు



కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలి బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొగ్రిరాజుయాదవ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆరెస్ జిల్లా నాయకులు మాచర్ల ప్రభాకర్, హరినాథ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆర్థిక భరోసా కు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్ర జరుగుతుందని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో భాగంగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలపై కూడా హైకోర్టు స్టే విధిస్తే స్టే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం స్పందించకుండా స్టే పై కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ కల్యాణ లక్ష్మిని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుండడం హేయమైన చర్యన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతోమంది పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయడం కోసం నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడుతుంటే చూడలేక తీసుకొచ్చిన పథకమే కళ్యాణ లక్ష్మి. అలాంటి పథకాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన స్టేనే సాకుగా చూపెడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఎత్తివేసే ప్రయత్నం చేస్తుంది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీపై ప్రజలలో వ్యతిరేకత రావడంతో మొత్తం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని, హైకోర్టు స్టే పై నాలుగు సార్లు గడువు ఇచ్చిన కౌంటర్ దాఖలు చేయకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల భరోసా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పై దృష్టి సారించి పథకాలను అదే విధంగా కొనసాగించే విధంగా చూడాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. అదీకాక కేసీఆర్ మీద అక్కసు ఉంటే ఉండవచ్చు కానీ ఆ అక్కసు కారణంగా పేద ప్రజల జీవిత మీద మన్నుపోసే కుట్రలను చేయడం మానుకోవాలన్నారు. ఎంతసేపు ఈ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులు కొనసాగిస్తే కేసీఆర్ పేరే ప్రజల నోట్లల్లో నానుతుందనే కుట్రతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షసానందం పొందడాన్ని మానుకోవాలన్నారు. అదేవిధంగా ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని ఈ ప్రభుత్వం మనసులో ఉంచుకుంటే మంచిదని, పేదల సంక్షేమం కోసం ఉద్దేశించిన పథకాలను నిర్వీర్యం చేయాలనే ఆలోచన చేసిన, కుట్ర పూర్వకంగా ఆ పథకాలను రద్దుచేయాలనే ఆలోచన చేసిన ఈ ప్రభుత్వం మీద పేదల పక్షాన బీఆరెస్ పోరాడుతుందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి జాని ఎండిచోటు మమ్మద్ వార్డ్ మెంబర్ ఎండి పాషా, మాజీ సర్పంచ్ గుగులోత్ తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనిల్ మరియు ఏనుగందుల రాజయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడిగా పల్లా బుచ్చయ్య నియామకం




కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పల్లా బుచ్చయ్యను బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడిగా మంగళవారం నియమిస్తూ నియామక పత్రాన్ని ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ అందజేశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆదేశాల మేరకు పల్లా బుచ్చయ్యను నియమించడం జరిగిందన్నారు. ఈ మేరకు నా ఎన్నికకు సహకరించిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాంతో పాటు జిల్లా కమిటీకి పల్లా బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక నా పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేస్తానని బుచ్చయ్య అన్నారు. అదేవిధంగా బుచ్చయ్య గతంలో టీడీపీలో 20 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పని చేసి ఏటూరునాగారం ఎంపీపీగా పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో బీఆరెస్‌లో చేరి కీలకంగా వ్యవహరించి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు ములుగు, భూపాలపల్లి



జిల్లా రైతు బంధు సమితి చైర్మన్‌గా పనిచేశారు. దీంతో బుచ్చయ్యకు ఓబీసీ మెంబర్ బాధ్యత ఇవ్వడంతో ఏజెన్సీ ప్రాంత బీజేపీ పార్టీ వర్గాలు ఆనందం వ్యక్తం చేశారు.

# యువరంగం - దిశానిర్దేశం
## రేపటి వెలుగుల వైపు యువత అడుగులు




**నంద్యాల ఆగస్టు 18(నంది పత్రిక):–** నేటి ఆధునిక యుగం సమాచారం, విజ్ఞానం మరియు సార్వ జనీన అనుసంధానానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. డిజిటల్ సాంకేతికత, సోషల్ మీడియా ద్వారా నేటి యువత ప్రపంచవ్యాప్త ఆలోచనలు, వైవిధ్యమైన సంస్కృతులు మరియు నూతన జీవనశైలులతో ముడిపడి ఉన్నారు. ఈ విస్తృత అనుసంధానం ఒకవైపు అపరిమితమైన అవకాశాలను తెరిచి ఉంచగా, మరొకవైపు యువతలో సరికొత్త ఆలోచనాత్మక సవాళ్లను కూడా రేకెత్తిస్తోంది. మాతృ సంస్కృతి, సాంప్రదాయ విలువలను గౌరవిస్తూనే, ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా ఎదగడం నేటి యువత ముందున్న ప్రధాన లక్ష్యం. యవ్వనంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు, ఆత్మగౌరవం, సాధించాలనే సంకల్పం మరియు సమాజంలో ఒక ఉత్తమ స్థానాన్ని ఆకాంక్షించడం అత్యంత సహజమైన ప్రక్రియ. కుటుంబ ప్రోత్సాహం, నాణ్యమైన విద్య, సామాజిక మద్దతు లభించినప్పుడు యువత అద్భుతమైన ఆత్మవిశ్వాసాన్ని పుణికిపుచ్చుకుంటుంది. అయితే, సరైన సమాచారం లేదా మార్గదర్శకత్వం లేనప్పుడు వారిలో కొంత అయోమయం నెలకొనే ప్రమాదం ఉంది. అందుకే, కుటుంబం, పౌరసత్వం మరియు సామాజిక బాధ్యతలను వేర్వేరుగా చూడకుండా... అవన్నీ ఒకదానికొకటి పూరకాలుగా భావించే సమగ్ర సమతుల్య దృక్పథాన్ని యువతలో పెంపొందించడం ఎంతైనా అవసరం. ఆర్థిక మరియు ఉద్యోగ ఆకాంక్షలు యువత ఆలోచనలపై లోతైన ప్రభావాన్ని చూపుతాయి. భవిష్యత్తుపై ఉన్నతమైన కలలు కనడం ప్రశంసనీయం. ముస్లిం యువతతో సహా అన్ని వర్గాలలోని ఆర్థికంగా వెనుకబడిన యువకులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్/ఐపిఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఆచార్యులు మరియు నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులుగా స్థిరపడాలని తపిస్తుంటారు. అయితే, కొన్నిసార్లు పరిమిత అవకాశాలు, సరైన మార్గదర్శకత్వం కొరవడటం వల్ల వారి లక్ష్య సాధనలో ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో యువత నిరాశకు గురికాకుండా, వారి ఆశయాలకు పునాది వేసే వ్యవస్థలను నిర్మించడం అత్యవసరం. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మరియు వ్యవస్థాపకత రంగాలలో వీరికి విస్తృత అవకాశాలు కల్పించడం అంటే కేవలం వ్యక్తులకు సహాయపడటం మాత్రమే కాదు; అది సమగ్ర దేశ భవిష్యత్తుపై మనం పెట్టే అత్యుత్తమ పెట్టుబడి. ప్రత్యేకించి, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల యువత సవాళ్లను అధిగమిస్తూ ము ముందుకు సాగడానికి కుటుంబాలు, సమాజం మరియు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సంక్లిష్టమైన సామాజిక పరిణామాల మధ్య యువత మానసిక ఒత్తిడికి లోనుకాకుండా, వారి ఆలోచనలకు సానుకూల రూపాన్ని అందించడం ఉపాధ్యాయులు, పెద్దలు మరియు సంరక్షకుల ప్రధాన బాధ్యత. సాధికారతకు ప్రధాన మార్గాలు : అక్షర వెలుగులు (నాణ్యమైన విద్య): విద్య అనేది కేవలం సమాచార సేకరణ కాదు; అది విమర్శనాత్మక ఆలోచనను, సత్ప్రవర్తనను మరియు సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తుంది. స్కాలర్‌షిప్‌లు, గ్రంథాలయాలు, నాణ్యమైన విద్యాసంస్థలు యువతలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి. దిశా–మార్గదర్శకత్వం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, పెద్దలు మరియు వివిధ రంగాలలోని విజేతల మార్గదర్శకత్వం యువతను సరైన దోవలో నడిపిస్తుంది. కష్ట సమయాల్లో స్థిరచిత్తంతో లక్ష్యం వైపు పయనించే ధైర్యాన్ని ఇస్తుంది. ఆధునిక నైపుణ్యాలు నేటి పోటీ ప్రపంచంలో డిజిటల్ అక్షరాస్యత, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం మరియు నాయకత్వ లక్షణాలు అత్యంత కీలకం. ఈ నైపుణ్యాలు యువతకు స్వయం సమృద్ధిని, స్వీయ–విశ్వాసాన్ని ప్రసాదిస్తాయి. సమగ్ర వికాసం (క్రీడలు, కళలు, సామాజిక సేవ): క్రీడలు క్రమశిక్షణను, సహకారాన్ని నేర్పుతాయి. సాహిత్యం, కళలు సృజనాత్మకతను వెలికితీస్తాయి. స్వచ్ఛంద సామాజిక సేవ అనేది సానుభూతిని, పౌర బాధ్యతను పెంచుతుంది. సురక్షిత కుటుంబ వాతావరణం: ప్రతి ఇల్లు నమ్మకం, గౌరవం మరియు ఉచితంగా భావాలను పంచుకునే కేంద్రంగా మారాలి. తల్లిదండ్రులు, సామాజిక నాయకులు యువత మాటలను సావధానంగా విని, వారి భయాలను పోగొట్టే అభయాన్ని అందించాలి. భారతదేశ జనాభాలో సింహభాగం ఉన్న యువత... దేశానికి లభించిన అతిపెద్ద "పాపులేషన్ డివిడెండ్" (జనాభా ప్రాతిపదికన గొప్ప శక్తి). ప్రతి వర్గానికి చెందిన యువత తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునేలా ప్రోత్సహించినప్పుడు, వారు కేవలం తమ జీవితాలనే కాదు, నవభారత వికాస చిత్రాన్ని కూడా తిరగరాయగలరు

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక**2026–27 ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ సభ్యులతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, రవాణా, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే సమయంలో ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యత, ధాన్యం తరలింపునకు రవాణా ఏర్పాట్లు, సిబ్బంది అందుబాటు తదితర అంశాలను ముందుగానే పరిశీలించి లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లయ్ మేనేజర్ ఎండి ఇబ్రహీం, డి ఎస్ ఓ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఆర్డీవో కె ఎస్ ఎం వి కృష్ణారావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్ .మురళీకృష్ణ, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోల్ శివ బాలాజీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం సునీల్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సమతంపూడి శ్రీరామరాజు, సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక
బుధవారం 19 - 08 -2026

# గంధంపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



బయ్యారం మండల కొత్తపేట గ్రామపంచాయతిలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,గౌడ సంఘ ప్రతినిధులు పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను,సమాజం కోసం ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ బడుగు,బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప



యోధుడని అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, సమాజం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 15న చలో నాయి బ్రాహ్మణ



మంగపేట మండల కేంద్రంలోని ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానం ఆవరణంలో మంగళవారం నాయి బ్రాహ్మణుల సమావేశం జరిగింది. మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి జిల్లా ఆహ్వాన కమిటీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చేన్న కుమార్ మద్దూరి రాజు ముత్యాల రాజు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ 15న ములుగు లో జరిగే నాయి బ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలని, అలాగే నాయిబ్రాహ్మణులు గ్రామాలలో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రతి నాయి బ్రాహ్మణ సోదరుడు తప్పకుండా సంఘం కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. అంతేకాక ఐక్యమత్యంతో మన హక్కుల కోసం నిరంతర ఉద్యమంలో పాల్గొనాలని అలాగే మహాసభ తర్వాత జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడంతో పాటు నాయి బ్రాహ్మణ చలో ములుగు వాల్ పోస్టర్ లను, కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఓదెల శ్రీను మండల ఉపాధ్యక్షుడు సోన్నాయిల పురుషోత్తం, ముక్కెర నరేష్, అక్కినపల్లి సురేష్, పందిర్ల శ్రీకాంత్, పాలడుగుల పవన్ తో పాటు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# వాగును తలపిస్తున్న గోదావరి ప్రవాహం



ప్రస్తుత వర్షాకాలంలో గోదావరి నీరు లేక వెలవెలబోతూ కనిపిస్తుంది. దీంతో వర్షాకాలంలో నిండుకుండలా కనిపించాల్సిన గోదావరి లో నీరు లేక బోసిపోతుంది. ఐతే ఎండాకాలంలో మాత్రమే ఎండి పోయి కనిపించే గోదావరి ఈ ఏడాది వర్షాకాలంలోనే నీరు లేక ఎండిపోయినట్లు కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. కాగా కొన్ని రోజుల క్రితం వరకు వరద నీటితో పరవళ్లు తొక్కిన గోదారమ్మ నేడు ఇసుక మేటలతో దర్శనమిస్తుంది. అలాగే ప్రస్తుతం మంగపేట గోదావరి వద్ద ఎటు చూసినా ఇసుక మేటలే కనిపిస్తూ, చిన్నపాటి వాగు మాదిరిగా గోదావరి ప్రవాహం కొనసాగుతుంది. అదేవిధంగా ఇటీవల ఎగువప్రాంతాల్లో కురిసిన భారీవర్షాల వల్ల వరదనీరు గోదావరిలో చేరడంతో గోదారి రెండు వైపులా తీరాల వెంట వరద నీరు ప్రవహించింది. దీంతో కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఉన్న 59 గేట్లను ఎత్తివేసి లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడంతో మంగపేటలోని పుష్కర ఘాట్ వద్ద ప్రమాద స్థాయిని మించి గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో గోదావరికి రెండు వైపులా ఇసుక కనిపించకుండా వరదనీటితో నిండుకుండలా కనిపిస్తుండడం గమనార్హం. ఒక దశలో వరదనీటి ప్రవాహం ఊహించని విధంగా పెరగడంతో ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద మూడో ప్రమాద హెచ్చరికను సైతం అధికారులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం గోదారిలో వరదనీటి ప్రవాహం తగ్గడంతో ఒకవైపు మొత్తం ఇసుకమేటలే కనిపిస్తున్నాయి.ప్రస్తుతం ఒక వైపునుంచే గోదారి ప్రవహిస్తుంది. వరదలు వచ్చినప్పుడు మాత్రమే నీటితో కళకళలాడే గోదావరి వరదనీరు తగ్గిన తరువాత చిన్నబోయి కనిపిస్తుంది.



# బయ్యారంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ బజార్,వెంకట్రామ్ పురం రోడ్డులోని కందునూరి యశోద ఇంటి వరకు సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ ప్రత్యేక చొరవతో ఏ ఈ రఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ స్తంభాలు వేశారు.బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని విధులలో విద్యుత్ స్తంభాలు లేకపోవటంతో కాలనీలు చీకట్లో ఇబ్బందిలను చూసి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. బయ్యారం గ్రామపంచా యతీలోని అవసరం వున్న ప్రతిచోట స్తంభాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని సర్పంచ్ శాంతి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,పులి మల్లయ్య,ఆకునూరి సూర్యనారాయణ,సురేష్,తుపాకుల సతీష్,కందునూరి యశోద,రావుల ఐలయ్య, లైన్ మెన్ సలీం,విద్యుత్ సిబ్బంది సురేష్,గ్రామపంచాయతీ సిబ్బంది ఐలయ్య,లతీప్,తదితరులు పాల్గొన్నారు.



## పీఎం ఆదర్శ గ్రామ యోజన లో జిల్లాకు మంజూరైన పనులను ఈ నెల 25 లోపల చేయాలి

### “జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 18 నంది పత్రిక** : ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో జిల్లాకు మంజూరైన పనులను ఈనెల 25వ తేదీలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో మంజూరైన పనుల ప్రగతిని ఎంపిడిఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో జిల్లాలో 17.10 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు మంజూరయ్యాయని, వాటిలో 4. 20 కోట్ల రూపాయల పనులు పూర్తి అయి చెల్లింపులు జరిగాయని, మరో 6 కోట్ల రూపాయలకు సంబందించిన పనులు పూర్తి అయి బిల్లులు ఆన్లైన్లో నమోదు దశలో ఉన్నాయన్నారు. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పురోగతిలో ఉన్న పనులను ఈనెల 25వ తేదీలోగా పూర్తిచేసి, సంబంధిత పనులు పూర్తిచేసి, ఎం బుక్ లో నమోదు చేయాలన్నారు. పూర్తిచేసిన పనుల వివరాలు, బిల్లులు, ఫొటోలతో సహా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలనీ కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తిచేయని, బిల్లులు అప్లోడ్ చేయని ఎంపిడిఓ లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ఎంపిడిఓ లను హెచ్చరించారు. జిల్లాపరిషత్ సీఈఓ పి . జగదాంబ, ఎంపిడిఓ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొబ్బరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

### కొబ్బరి ఉపఉత్పత్తులు, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలి...

### అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....




**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక** కోనసీమ కొబ్బరి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ప్రాంతంలో కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అసెంబ్లీ వేదికగా గళమెత్తారు. అసెంబ్లీలోని ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల యొక్క ప్రాధాన్యం రాష్ట్రమంతా తెలుసని అయితే, అక్కడే రైతులు సరైన ఆదాయం లేక నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కొబ్బరి తోటల పునరుద్ధరణకు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందించాలని వ్యవసాయ శాఖా మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడుని ఎమ్మెల్యే బండారు కోరారు. కొబ్బరి ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. కొబ్బరి తోటలు ఉన్న రైతులు నిలదొక్కుకునేలాగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని పథకాలు తీసుకొచ్చిందని వృద్ధాప్య దశలో ఉన్న కొబ్బరి తోటల్లో కొత్త మొక్కలు నాటడానికి వ్యవసాయ శాఖ సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారన్నారు. కొబ్బరి తోటల్లో మరిన్ని రకాల అంతర పంటల సాగుకు సహకారం అందించాలన్నారు. అలాగే కొబ్బరి ఉప ఉత్పత్తుల తయారీకి పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## రూ.3 వేలకోట్లతో గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులు...

### అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 18 నంది పత్రిక** రూ.3 వేల కోట్లతో గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని సోమవారం అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తెలియచేయడం శుభపరిణామమని, ఈ ఆధునికీకరణ పనులు డెల్టా రైతాంగానికి ముఖ్యమంత్రి ఇచ్చిన వరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆనందం వ్యక్తం చేశారు. సర్ అర్థర్ కాటన్ దొర బ్యారేజ్ గేట్ల మరమ్మతులు ప్రారంభించడానికి పిచ్చుక లంక పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గోదావరి డెల్టా ఆధునికరణ మరియు పిచ్చుకులంక పర్యటక ప్రాంతం అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. ఇప్పుడు గోదావరి డెల్టా ఆధునికరణ కోసం 3 వేల కోట్ల కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. గోదావరి డెల్టాకు సంబంధించి కాలువలు, డ్రెయిన్లు, లాకులు, షట్టర్లు మొదలైన వాటి నిర్మాణం జరిగి సుమారు 150 ఏళ్లు పూర్తయిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం లాకులకున్న గేట్లు, షట్టర్లకు గ్రీజు కూడా పూయని పరిస్థితి, కనీసం మరమ్మత్తులు చేయని దుస్థితి ఏర్పడడంతో అవన్నీ శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఆధునికీకరణ పనులు చేపట్టడం గోదావరి డెల్టా రైతాంగానికి వరంగా మారనుందన్నారు. 2028 డిసెంబర్ నాటికి రూ.35,555 కోట్లతో రాష్ట్రంలో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే మొత్తం రాష్ట్రంలో 19.16 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని ప్రకటించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రానికి అపర భగీరధుడిలా మారారని ఆయన అభివర్ణించారు. ఇప్పటికే కాటన్ బ్యారేజీ గేట్ల మరమ్మత్తుల పనులను రూ.150 కోట్లతో చేపట్టడం ద్వారా రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గోదావరి డెల్టా రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నారా లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి

తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే నిజమైన కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, వారికి సముచిత స్థానం కల్పించడంలో ముందుంటుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికి ఉన్నత అవకాశాలు కల్పించడమే తమ విధానమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా శాసనమండలి సభ్యురాలిగా (ఎమ్మెల్సీ) నియమితులైన దళవాయి రమాదేవి మంగళవారం అమరావతిలో తన కుటుంబసభ్యులతో కలిసి మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, క్షేత్రస్థాయి కార్యకర్తగా తన సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు ఆమె మంత్రి లోకేశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆమె అన్నారు. ఈ భేటీలో మంత్రి లోకేశ్, రమాదేవిని అభినందించారు. పార్టీ పట్ల ఆమెకున్న విధేయత, చేసిన సేవలకు దక్కిన గుర్తింపు ఈ పదవి అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటానికి మరింత నిబద్ధతతో పనిచేయాలని ఆమెకు దిశానిర్దేశం చేశారు. శాసనమండలి వేదికగా ప్రజావాణిని బలంగా వినిపించాలని లోకేశ్ సూచించారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన దళవాయి రమాదేవి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితురాలవడం తెలిసిందే.

# ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను పు÷-రోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ది చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువుల ను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు. పుణెలో టిఎసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్దతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండడం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి మోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు.

ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే.

రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి...

### చిలకలపూడి ఎస్సై పద్మ...




**మచిలీపట్నం బ్యూరో చీఫ్, ఆగస్టు 18 నంది పత్రిక** చదువుకునే ప్రతి విద్యార్థి చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని నేరాలకు దూరంగా ఉండాలని చిలకలపూడిసబ్ ఇన్స్పెక్టర్ పద్మ అన్నారు. మంగళవారం మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు 50 వేల రూపాయలు ఖరీదు చేసి గుర్తింపు కార్డులను విద్యార్థులకు అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిలకలపూడి ఎస్సై పద్మ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండకుండా డ్రైవింగ్ చేయరాదని, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ఎటువంటి ఆపద వచ్చినా 112 కు ఫోన్ చేయాలని తెలియజేశారు. ప్రతి మహిళ తమ ఫోన్ లో శక్తి యాప్ ని ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, ఫోన్ చేసిన నిమిషాలలో పోలీస్ టీం వస్తుందని తెలియజేశారు. ఆడపిల్లలు సెల్ ఫోన్ పట్ల తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో ఇంస్టాగ్రామ్ లో ఫేస్ బుక్ లో పరిచయాలు పెంచుకోవద్దని తెలియజేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ కోసమే ఫోక్సో చట్టం తీసుకొచ్చారని జిల్లా జడ్జి స్థాయిలో న్యాయమూర్తి మచిలీపట్నంలో కేసులు విచారణ జరుపు తున్నారని తెలియజేశారు. ఆడపిల్లలను మానసికంగా గాని లైంగికంగా గాని వెకిలి చేష్టల ద్వారా గాని వేధింపులకు గురి చేసే వాళ్ళకి ఫోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలో విధించబడతాయని తెలియజేశారు. పత్తి విద్యార్థి అంకితభావంతో ఇంటర్మీడియట్ స్థాయిలో దిశా నిర్దేశం చదువుకుని ఉన్నతంగా చదువుకుని ఎదగాలని తెలియజేశారు కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన ఐఏఎస్ అధికారి ముత్యాల రాజు నేడు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నత పదవుల్లో ఉన్న రాజు నేటి యువతరానికి మార్గదర్శకుడు అని తెలియజేశారు. మరో అతిథి ఎం. సి. పి. ఎల్.మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి మాట్లాడుతూ మచిలీపట్నం ఎం. సి. పి.ఎల్. సంస్థ ద్వారా గత ఐదు సంవత్సరాలుగా కళాశాలలో ప్రతి ఏడాది గుర్తింపు కార్డులు ఇస్తున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి మాట్లాడుతూ ఈ ఏడాది కళాశాలలో విద్యా ప్రమాణాలు పెరిగాయని కళాశాలలో అడ్మిషన్ సంఖ్య కూడా పెరిగిందని తెలియజేస్తూ పేద విద్యార్థులు చదువుకునే తమ కళాశాలలో గతంలో లంకిశెట్టి ట్రెండ్ సర్కిల్ ద్వారా ఉచితంగా ఏక రూప దుస్తులను నేడు గుర్తింపు కార్డులను ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారి లంకిశెట్టి హరినాథ్ బాబు, అధ్యాపకులు సురేష్ జయప్రకాష్ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులందరికీ గుర్తింపు కార్డులు అందజేశారు.




# దిమాగీ నక్సల్స్..మరో పార్టీ పుట్టుక

### ప్రధాని నోట మాటరావడం ఆలస్యం.. సోషల్ మీడియాలో ఉత్పన్నం

కాక్రోచెస్ అంటూ సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది. సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్తపార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే దిమాగీ నక్సల్ అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షలమంది, ఎక్స్‌లో 7000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో దిమాగి నక్సల్ జనతా పార్టీ అనే పేరుతో ఖాతాలు తెరిచారు. యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ యాభై ఏడవ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కరాం చూపాలని ప్రధాని మోడీ అనడం చూస్తుంటే..పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులదాకాదా అన్నది తేల్చాలి. 2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోడీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు. ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీల్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈ పరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడంలేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం మీరే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మేడీ చెప్పాలి. ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతలు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్తామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు.

ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకుఏ దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.

# ఉరిశిక్షను రద్దు చేయండి

### ఇతర సులువైన మరణాలను ప్రసాదించండి

### సుప్రీంలో దాఖలైన పిటిషన్ కొట్టివేత

మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. అయితే ఆ పిటీషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చు అని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. ప్రస్తుతం రిట్ పిటీషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగం ధర్మాసనం ఈ విధానంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ పిల్ దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణశిక్షను అమలు చేసే వారు. అయితే ఆ సెక్షన్‌ను సవాల్ చేస్తూ కోర్టులో పిటీషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటీషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలు రీతిలపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలు చేసే విధానం విజయవంతంగా జరగడంలేదని సీనియర్ న్యాయవాది మీనాక్షి ఆరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.

### 29న రైతు పంచాయితీకి సిద్ధం అవుతున్న పంజాబ్ రైతులు

రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో 'రైతు పంచాయతీ' జరుగనున్నది. కాగా ఆదివారం ఢిల్లీ మార్చ్‌కు బయలుదేరిన వందలాది మంది రైతులను పంజాబ్ వైపున గల ఖనౌరీ సరిహద్దు వద్ద జింద్ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడింగ్‌తో ఆ మార్గాన్ని సీల్ చేశారు. జగ్జీత్ దల్లేవాల్ హర్యానా- పంజాబ్ సరిహద్దులోని దాతాసింగ్ వాలా గ్రామం నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వరకు 'కిసాన్ బచావో పాదయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇది ఆగస్టు 29న రాజధానిలో 'రైతు పంచాయతీ'తో ముగుస్తుందని తెలియజేశారు. క్రిసాన్ మోర్చా ప్రతినిధులకు హర్యానా అధికారులకు మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

# భారత ఫొటోగ్రఫీ పితామహుడు

19వ శతాబ్దంలో బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్న కెమెరా కళను భారతీయ దృక్పథంలోకి మార్చి హైదరాబాద్ సంస్కృతికి ఒక దృశ్య రూపాన్ని (ఎఱఅంబుశ్రీ ×ంవత్‌ఎ) అందించిన గొప్ప కళాకారుడు రాజా దీన్ దయాళ్. హైదరాబాద్ ఫోటోగ్రఫీ చరిత్రలో రాజా దీన్ దయాళ్ పాత్ర అత్యంత కీలకం. ఆయన మొదట చిత్రకారుడిగా నైపుణ్యం సాధించి వ్యాపార దృక్పథంతో సికింద్రాబాద్, బొంబాయి, మద్రాసు, ఇండోర్ వంటి నగరాల్లో స్టూడియోలను స్థాపించాడు. అవి కాలక్రమేణా ఫోటోగ్రఫీ కళకు ఒక బ్రాండ్‌గా పేరు ప్రతిష్టను సంతరించుకున్నవి. ఆంగ్లేయుల ఉనికి స్పష్టంగా కనిపించే ఆ వలస కాలంలో బౌర్న్ & షెపర్డ్, జాన్‌స్టన్ & హాఫ్‌మాన్‌లతో సహా ఎందరో యూరోపియన్ ఫోటోగ్రాఫర్‌లకు, ఫోటోగ్రాఫిక్ సంస్థలకు భారతదేశం నిలయంగా ఉండేది. కానీ 1903 నాటి ఢిల్లీ దర్బార్ అనే ఆ అత్యంత వైభవమైన దృశ్యానికి సంబంధించిన ఛాయాచిత్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అవి రాజా దీన్ దయాళ్ తీసిన ఫొటోలే. హైదరాబాద్‌లో ఫోటోగ్రఫీ ఆరంభం 18501870ల మధ్యకాలంలో ప్రారంభమైందని చెప్పవచ్చు. 1850ల ప్రాంతంలో నిజాం పాలనలో హైదరాబాద్ ఆర్థికంగా, సాంకేతికంగా వేగంగా ఎదుగుతోంది. సికింద్రాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్లు మొదటిసారి ఇక్కడకు కెమెరాలను తీసుకువచ్చారు. వారంతా సికింద్రాబాద్ కంటోన్మెంట్, బ్రిటిష్ అధికారులు. వారు చార్మినార్ వంటి ప్రదేశాలను ఫోటోలు తీశారు. ఐతే ఆనాటి ఫోటోలన్నీ వలస పాలనా (బ్రిటిష్) దృక్పథంతోనే ఉండేవి. స్థానిక సంస్కృతి, ప్రజల జీవన విధానాలు అందులో ప్రతిబింబించేవి కావు. ఆరవ నిజాం మహబూబ్ అలీఖాన్ (ఆసఫ్ జా ఎ×) రైల్వేలు, విద్యుత్ వంటి నూతన సాంకేతికతలతో పాటు ఫోటోగ్రఫీ పట్ల ప్రత్యేకమైన ఆసక్తి చూపేవారు. ఈ కాలంలోనే రాజా దీన్ దయాళ్ ఫోటోగ్రాఫర్‌గా హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించాడు. ఉత్తరప్రదేశ్‌లోని సర్ధనాలో 1844లో జన్మించిన దీన్ దయాళ్, ఇండోర్ రాజ్యంలో గుమాస్తాగా ఉద్యోగ జీవితం ప్రారంభించి, 1866లో హాబీగా ఫోటోగ్రఫీ నేర్చుకున్నారు. ఇండోర్ మహారాజా ప్రోత్సాహంతో 1870లలో ఇండోర్, సికింద్రాబాద్, ముంబైలలో 'లాలా దీన్ దయాళ్ & సన్స్' పేరిట స్టూడియోలు స్థాపించారు. 1885లో ఆరవ నిజాం ఆయనను 'కోర్ట్ ఫోటోగ్రాఫర్'గా నియమించాడు. ఆ తర్వాత వైస్రాయ్ ఫోటోగ్రాఫర్‌గా గుర్తింపు పొందాడు. దీన్ దయాళ్ 1887లో క్వీన్ విక్టోరియా చేతుల మీదుగా 'రాజా' బిరుదు పొందిన ఏకైక భారతీయ ఫోటోగ్రాఫర్‌గా చరిత్ర సృష్టించారు. భారతీయుడు కావడం వల్ల ఆయన రాయల్ జనానాలలోకి (అంతఃపురం), ప్రైవేట్ కోర్టులు, దేవాలయాల్లోకి వెళ్లి ఫోటోలు తీసే అరుదైన అవకాశం పొందాడు. రాజా దీన్ దయాళ్ 18851895 మధ్యకాలంలో తీసిన ఫోటోలు హైదరాబాద్ రూపురేఖలను ప్రపంచానికి చాటిచెప్పాయి. ఆయన సృష్టించిన 'ఎఱవఫం శీట ఎఎవతీఖ్మఎ', 'ఎఱవఫం శీట ఐవఎఖ్మఅ' ఆల్బమ్‌లు ప్రపంచప్రసిద్ధి పొందాయి. చౌమహల్లా ప్యాలెస్, ఫలక్‌నుమా, కింగ్ కోఠి, పురానీ హవేలీ వంటి రాజభవనాలు; చార్మినార్, మక్కా మసీదు, గోల్కొండ కోట, హుస్సేన్ సాగర్ వంటి ల్యాండ్‌మార్క్‌లు; నిజాం నవాబు, నర్తకులు, మల్లయోధులు, పండుగలు, ఏనుగుల ఊరేగింపులు వంటి వ్యక్తులకు, సామాజిక జీవితానికి సంబంధించిన దృశ్యాలు ఆయన కెమెరాతో శాశ్వతంగా భావితరాలకు దృశ్య రూపంలో అందినవి. శతాబ్దాల వారసత్వ సంపదగా హైదరాబాద్ సౌందర్యం కేవలం దీన్ దయాళ్ ఫోటోల ద్వారానే చరిత్రలో చెరగని స్థానం సంపాదించుకున్నవి. రాజా దీన్ దయాళ్ తాను నెలకొల్పిన సికింద్రాబాద్ స్టూడియో ద్వారా ఎంతో మంది భారతీయ ఫోటోగ్రాఫర్లకు శిక్షణ ఇచ్చి, నగరాన్ని ఒక ఫోటో హబ్‌గా మార్చారు. ఆయన తీసిన వేలాది గ్లాస్ ప్లేట్ నెగెటివ్‌లు నేటికీ సాలార్‌జంగ్ మ్యూజియం, అల్కాజీ ఫౌండేషన్ (ఢిల్లీ), చౌమహల్లా ప్యాలెస్, బ్రిటిష్ లైబ్రరీలలో భద్రపరచబడి ఉన్నాయి. రాజా దీన్ దయాళ్ ఫోటోగ్రఫీలో వేసిన నాటి పునాదులపైనే హైదరాబాద్ నేడు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, హెరిటేజ్ డాక్యుమెంటేషన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఫోటోగ్రఫీ విభాగంతో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా నిలిచింది. రాజా దీన్ దయాళ్‌కు ముందు హైదరాబాద్‌ను బయటివారు చిత్రీకరిస్తే, ఆయన ద్వారా హైదరాబాద్ తనను తాను ఫోటోలు తీసుకోవడం ప్రారంభించింది. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలకు తన అద్భుతమైన సహజ సుందర ఛాయాచిత్రాల ద్వారా మొదటి గుర్తింపు తెచ్చిపెట్టిన మహానీయుడు రాజా దీన్ దయాళ్. హైదరాబాద్‌ను ఒక ఎత్తయిన భవనాల వింతగా కాకుండా భారతీయ దృక్పథంతో దక్కన్ సంస్కృతిలోని ఆత్మను పట్టి చూపించాడు. 140 ఏళ్ల క్రితం ఆయన రూపొందించిన పెద్ద ఫార్మాట్ గ్లాస్ ప్లేట్లు నేటికీ కూడా పదునుగా ఉన్నాయంటే దీన్ దయాళ్ సాంకేతిక నైపుణ్యం ఈ స్థాయిలో ఉండేదో మనం అంచనా వేయవచ్చు. 19వ శతాబ్దపు హైదరాబాద్‌ను చూసేందుకు నేటికీ ఆయన ఫోటోలే ఏకైక మార్గం. 1905 జూలైలో తన కెమెరాను విడిచిపెట్టి కన్నుమూసిన రాజా దీన్ దయాళ్ భారతీయ ఫోటోగ్రఫీకి పితామహుడిగా తన స్థానాన్ని పదిలపరచుకున్నాడు.



# చంద్రయ్య పల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నర్సంపేట చంద్రయ్యపల్లె గ్రామంలో ఈరోజు సాయంత్రం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా బాణా సంచాలతో మిఠాయి అజ్మీర వస్త్రం నాయక్ గ్రామ సర్పంచ్ కేకును కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భాష బోయినశీను గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపయ్య సొసైటీ డైరెక్టర్ ఏడెల్లిరాజి రెడ్డి మాజీ సర్పంచ్ రవి గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెండో వార్డ్ శంకర్ ఎన్ఎస్ఐ యూత్ ప్రెసిడెంట్ నర్సంపేట చిట్టి ప్రశాంత్ , గౌరవ అధ్యక్షులు ఎగే ఐలయ్య , వంగ పురుషోత్తం, భాష బోయిన ఐలయ్య, సుంకరి రాజు రెడ్డి, వంగరాజు, పేర్ల స్వామి, బద్రి నాయక్ బరిగెలకుమారి, జరుగును సాంబయ్య, సింగపైన బిక్షపతి, రాజు భాష బోయిన గణేష్, తదితరులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను అద్భుతంగా చేశారు



# ఆ జిపిఓ రూటే సపలిరేటు




ధర్మసాగర్ మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జీపీఓ వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోందని పలువురు దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల జారీ, రేషన్ కార్డు దరఖాస్తుల విచారణ, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల్లో ప్రజలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వారు వాపోతున్నారు. ధ్రువపత్రాల కోసం ధరకాస్తు చేసుకుంటే సరైన విచారణ చేయకుండానే రిజెక్ట్ చేస్తున్నాడని దరఖాస్తు దారులు వాపోతున్నారు. దరఖాస్తులు పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ ఎలాంటి స్పష్టమైన కారణాలు చూపకుండా పదుల సంఖ్యలో దరఖాస్తులను తిరస్కరించినట్టు సమాచారం. కొన్ని ధ్రువపత్రాలకు అర్జీదారులనుండి డబ్బులు తీసుకుని కూడా 4నెలలు తిప్పినట్టు బాధిత అర్జీదారు ఆరోపించాడు. గతంలో అన్నీ పూర్తిస్థాయిలో ఉన్న అప్లికేషన్లను సైతం ధర్మసాగర్ జీపీఓ తిరస్కరించాడని ఆ తిరస్కరణలపై అప్పటి తహసీల్దార్ సమక్షంలో దరఖాస్తుదారులు, అధికారుల మధ్య వాగ్వాదాలు జరిగినట్లు సమాచారం. అయినప్పటికీ సంబంధిత జీపీఓ తీరు మారలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే జీపీఓ సాదా బైనామా దరఖాస్తుల విచారణలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వినిపించాయి. మధ్యవర్తి ఫోన్ చేసిన వారి దరఖాస్తులకే ప్రాధాన్యత ఇస్తూ విచారణలు నిర్వహిస్తున్నారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో రాపాకపల్లెకు చెందిన ఒక దరఖాస్తుదారుడు తన భూమికి ప్రక్కనే విచారణకు వచ్చిన జీపీఓను నా ధరకాస్తు సంగతేంటని ప్రశ్నించగా, ఆయన దురుసుగా ప్రవర్తించారని తెలిపాడు. నవ్వు ఎవరు చెప్పితే ఇక్కడికి వచ్చి సర్వే చేస్తున్నావో ఆ మధ్యవర్తి ఎవరో నాకు తెలుసు అని ఆ మధ్యవర్తి పేరు ప్రస్తావించినట్లు తెలిపాడు. జీపీఓ ఆ మధ్యవర్తికి కాల్ చేసి నీ పేరు పలానా వాడు ప్రస్తావించాడని చెప్పి మధ్యవర్తితో ఆ రైతుకు ఫోన్ చేపించి గొడవ పెట్టించాడని ఆ రైతు తెలిపాడు. జీపీఓకు మధ్యవర్తికి ఎలాంటి సంభందంలేనిదే మధ్యవర్తి ఆ రైతుకు ఎలా కాల్ చేసాడనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వివరణ కోసం ధర్మసాగర్ లో కొందరు దరఖాస్తు దారులకు ఫోన్ చేసి అడగగా జీపీఓ ప్రవర్తనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ మండి పడుతున్నారు. ఈ ఆరోపణలపై పైఅధికారుల ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# నాయి బ్రాహ్మణుల సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



ఏటూరునాగారం మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల సమావేశం నాయకులు దడిగల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఆహ్వాన కమిటీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 15న జరిగే నాయి బ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలని, అలాగే నాయి బ్రాహ్మణులు గ్రామాలలో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రతి నాయి బ్రాహ్మణ సోదరుడు తప్పకుండా సంఘం కోసం కష్టపడాలన్నారు. అంతేకాక మన హక్కుల కోసం నిరంతర ఉద్యమంలో పాల్గొనాలని మహాసభ తర్వాత జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాగా ఏటూరు నాగారం కేంద్రంలో దడిగల రాము కాలు ఫ్యాచర్ తో ఉండడంతో అతనిని పరమశించడంతో పాటు మహాసభ వాల్ పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి వెంకన్న, దడిగల సత్యం, దడిగల రాజారాం, చంద్రశేఖర్, దడిదల శ్రీను మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలే మేలు



ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారిస్తే కనీస ఆదాయం పొందే అవకాశం ఉంటుందని హనుమకొండ ఏడీఏ ఆది రెడ్డి సూచించారు. మంగళవారం ధర్మసాగర్ మండల రైతు వేదికలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) హనుమకొండ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఆది రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త నర్సయ్య మాట్లాడుతూ నానో ఎరువులను శాస్త్రవేత్తల సూచనల మేరకు సరైన సమయంలో వినియోగించడం ద్వారా నేలలో తేమ తక్కువగా ఉన్న పరిస్థితుల్లోనూ మొక్కలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. తద్వారా పంట దిగుబడి తగ్గకుండా చూడవచ్చన్నారు. వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ రైతులు అప్రమత్తంగా పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఆది రెడ్డి, శాస్త్రవేత్త నర్సయ్య, వ్యవసాయ అధికారి రాజేష్, విస్తరణ అధికారి దివ్య, ATMA సభ్యుడు పులి సంపత్, PACS సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# నర్సంపేటలో తీవ్ర ఉద్రిక్తత: అర్ధరాత్రి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ధ్వంసం!



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఒక్కసారిగా తీవ్ర రాజకీయ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ ఉద్యమ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (మెడికల్ కాలేజ్) సమీపంలోని ఖాళీ స్థలంలో అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు నిలబెట్టిన మూడు అడుగుల విగ్రహాన్ని అర్ధరాత్రి వేళ అధికారులు, పోలీసులు కలిసి తొలగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నర్సంపేటకు మెడికల్ కాలేజీని మంజూరు చేయించారని, ఆయన సేవలకు గుర్తుగా ఆ కాలేజీ పక్కన విగ్రహాన్ని నెలకొల్పినట్లు స్థానిక కార్యకర్తలు తెలిపారు. అయితే, ఎలాంటి ముందస్తు సమాచారం కానీ, నోటీసులు కానీ ఇవ్వకుండా సోమవారం తెల్లవారుజామున సుమారు గంటల ప్రాంతంలో పొక్లెయిన్ల సాయంతో విగ్రహంతో పాటు గద్దెను కూడా ఇటుకలతో సహా ధ్వంసం చేసి తరలించడంపై గులాబీ శ్రేణులు మండిపడుతున్నాయి.

**అధికారుల వివరణ -- రాజకీయం చేస్తున్నారన్న బీఆర్ఎస్:**

అనుమతులు లేకుండా, ప్రభుత్వ భూమిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్లే మున్సిపల్ అధికారులు విగ్రహాన్ని తొలగించారని అధికారులు చెబుతున్నారు. కాగా, ఎలాంటి హెచ్చరికలు లేకుండా విగ్రహాన్ని కూల్చివేయడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. నర్సంపేట అభివృద్ధికై, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఒక నాయకుడి పట్ల అధికార పార్టీ కక్షపూరితంగా వ్యవహరించడం సమంజసం కాదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించాయి.



**పట్టణంలో హైఅలర్ట్ -- హౌస్ అరెస్ట్‌లు:**

విగ్రహం తొలగింపు నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. నిరసనకు దిగే అవకాశం ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి లక్ష్యాలను సాధించాలి



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటశాల, విద్యార్థుల వసతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలు, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల యోగక్షేమాలు, ఆహార నాణ్యత, పాఠశాలలోని సౌకర్యాలు, వసతి గదుల పరిస్థితులపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం నిర్ణీత సమయానికి వేడివేడిగా, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆహార తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన దినుసులను మాత్రమే వినియోగించాలని సూచించారు. వంటశాల, డైనింగ్ హాల్, తాగునీటి ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీటి శుద్ధి ప్లాంట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన వైద్యం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం ఫిర్యాదుల బాక్సులోని దరఖాస్తులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చిత్రం...!జ్ఞాపకాలకు పత్రం..!!





ఫోటో ఒక చెదిరిపోని జ్ఞాపకం, మన మదిలో మేదిలే భావాలను కళ్ళ ముందు నిలిపేది ఛాయాచిత్రం, మదిని పులకింపజేసి మనసును తట్టి లేపి మధురమైన అనుభూతులను పదిలం చేసేదే ఫోటో, ఫోటోగ్రఫీకి సృజనాత్మకత తోడైతే అద్భుత చిత్రాలు మన కళ్ళ ముందు ఉంటాయి. ఫోటోగ్రఫీ ప్రకృతి అందాలు, పసిపాపల నవ్వులు, జీవితంలోని ప్రతి మలుపును శాశ్వతంగా నిలిపే కళ, నలుపు- తెలుపు యుగం నుంచి డిజిటల్ కాలం వరకు ఫోటోలు భావాలకు సజీవ

ఫోటోగ్రఫీ అనేది ఒక కళ ఆ కలను ఎంత ప్రదర్శించ గలిగితే అంత నైపుణ్యాలను ప్రదర్శించి, అద్భుతాలను సృష్టించవచ్చు.

అత్యంత ఆధునికమైన డిజిటల్ కెమెరాలు నేడు మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయి. అలాగే కంటికి కనిపించని అత్యంత సూక్ష్మ కణాలని, కనిపించని వాటిని కూడా అత్యంత పకడ్బందీగా క్లిక్ మనిపించేసామర్థ్యం కేవలం కెమెరాకు

భకార్యానికైనా ఒకరోజు ముందుగానే ఫ్రీ షూట్స్ చేస్తూ కుటుంబాలు, బంధువులతో సరదాగా ఆనందంగా ఉంటున్నారు.

**రీళ్ల నుండి డిజిటల్ వైపు**

మహావీర్ శ్రీనివాస్ ఒకప్పుడు రీల్ కెమెరాతో ఫోటోలు తీసేవారు కానీ నేడు ప్రపంచ స్థాయి అత్యాధునిక కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. సెల్ఫోన్ కెమెరాలు మరియు ఇతర





సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. కాగా ప్రకృతి సౌందర్యం, శుభకార్యాలు, ప్రళయాలు, విధ్వంసాలు అన్నింటినీ ఓడిసిపట్టే ఛాయాచిత్రాలు సామాజిక మార్పులకు ఆధారం. ఆగష్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సాక్ష్యం అందిస్తున్న ప్రత్యేక కథనం.

**ఫోటోగ్రఫీ పుట్టుక**

ఫొటోస్ (కాంతి) గ్రాఫ్ (రాయడం) అనే గ్రీకు

మాత్రమే సాధ్యపడుతుంది. కాగా ఫోటోగ్రఫీని కొందరు సరదాగా ఎంచుకుంటే, మరికొందరు తమ జీవన వృత్తిగా ఎంచుకొని జీవనం కొనసాగిస్తూ అద్భుతాలు సృష్టిస్తున్నారు.

**మొబైల్ ఏ కెమెరా**

మొబైల్ ఫోన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫోటోలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఏ

సాంకేతిక పరికరాలతో కూడిన కెమెరాలు వచ్చినప్పటికీ స్టూడియోలకు ఆదరణ ఏ మాత్రం తగ్గలేదు. రీళ్ల పద్ధతి పోయి డిజిటల్ కెమెరాలు, డిజిటల్ ప్రింటింగ్ యంత్రాలు, ప్రవేశించడంతో ఈ ప్రక్రియ పూర్తిగా సులభతరమైంది.

**ఫోటోగ్రఫీ జీవనాధారం**

**తడండ్ల శ్రవణ్**





పదాల నుంచి ఫోటోగ్రఫీ ఉద్భవించింది. 1839 లో ఫ్రాన్స్ కు చెందిన ఎల్జెఎం డ్యాగురే తొలి ఛాయాచిత్రాన్ని సెన్సార్ అయోడైజ్డ్ ద్వారా ఫోటో బంధించగా, సైన్స్ అకాడమీ వారు ఆగష్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగ ప్రకటించింది. ఐతే 1889లో జార్జ్ ఈస్ట్ మాన్ కొడక్ బాక్స్ కెమెరాను రూపొందించాడు. మాన్యువల్ నుంచి డిజిటల్ కెమెరాల వరకు ఇప్పుడు స్మార్ట్ ఫోన్ సెల్ఫీలు ఫోటోగ్రఫీని మార్చేశాయి.

**అద్భుతాలకు కేరాఫ్ కెమెర**



దృశ్యాన్ని అయినా తన చేతిలో ఉన్న మొబైల్ లో తీయొచ్చు మరియు వెంటనే వాట్సప్, సోషల్ మీడియా తదితర సామాజిక మాధ్యమాల ద్వారా కూడా పంపవచ్చు. అదే ఇంతకు ముందు అయితే కెమెరాలు రీల్స్, ఆ తర్వాత చిప్స్ ద్వారా ఫోటోలు తీసేవారు, కానీ నేడు ఫోన్లలోనే ఫోటో తీసి వెంటనే చూడడంతో పాటు ఇతరులకు పంపిస్తున్నారు. అవసరం లేకుండా డిలీట్ కూడా చేస్తున్నారు.ఇక ఫంక్షన్లు విందులు,వినోదాలకు రకరకాల మోడల్ డిజిటల్ కెమెరాలు తో కూడిన మొబైల్ ఫోన్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత కెమెరా మీద కొంచెం ప్రభావం పడింది. దీంతో యువత సెల్ఫీల పై మోజు ఎక్కువ చూపిస్తూ ఉన్నారు. మొబైల్ ఉంటే కెమెరా ఉన్నట్లేనని గ్రహిస్తున్నారు.

**వెడ్డింగ్, ఫ్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ:**

ఏ ఫంక్షన్ జరిగిన ఎక్కడికి వెళ్లినా సెల్ ఫోన్లతోనే ఫోటోలు సెల్ఫీలు తీసుకుంటున్నారు. వివిధ రకాల శు భకార్యాలకు , ఫ్రీ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కొత్తగా జంటలు ఉత్సాహం చూపిస్తున్నారు. అదీకాక తమకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేసుకొని ఫ్రీ వెడ్డింగ్ ఫోటోలతో పాటు, పెళ్లి వేడుకలను ఫోటోగ్రాఫర్లతో తీయించుకుంటున్నారు. ఏ రకమైన శు

కెమెరాల ద్వారా అద్భుతమైన ఫోటోలు తీయవచ్చు.మొదట ఆనందం కోసం తీసుకున్న ఫోటోలు ప్రస్తుతం ఫోటోగ్రఫీ వృత్తిగా జీవనాధారం అయింది. వృత్తిలో రాణిస్తే ఎన్నో వింతలు, విశేషాలను బంధించవచ్చు. నేను ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ జీవన ఆధారంగా ఉంటున్నాను. జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందంటే కేవలం ఫోటోగ్రఫీ ద్వారానేనన్న నిజం ప్రపంచానికి తెలుసిన నిజం...



# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు కిరణ్ ఎంపిక



అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థి కిరణ్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు కిరణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌లో కిరణ్ అద్భుత ప్రతిభ కనబరిచాడని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జంజీర్‌లో ఆగస్టు 27 నుంచి 29 వరకు జరగనున్న జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టు తరపున కిరణ్ ప్రాతినిధ్యం వహించనున్నాడని చెప్పారు. కిరణ్ కృషి, క్రమశిక్షణ, పట్టుదలకు ఈ ఎంపిక నిదర్శనమన్నారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారుడు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని, కిరణ్‌కు పాఠశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. జాతీయ పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి పతకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కిరణ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, కోచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కిరణ్ విజయం సాధించి పాఠశాలకు, తెలంగాణకు పేరు తీసుకురావాలని మోడల్ స్కూల్ కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆశయాలే నేటి విద్యార్థులకు స్ఫూర్తి




నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్ అన్నారు. మంగళవారం గార్ల మండల యూఎస్ఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడని అన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఆయన చూపిన ధైర్యం, పట్టుదల, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు నేతాజీ జీవితాన్ని, పోరాట స్ఫూర్తిని అధ్యయనం చేసి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. అన్యాయం,

అసమానతలపై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే ధైర్యాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం యూఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు అందరికీ సమాన విద్య అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేతాజీ దేశభక్తి, క్రమశిక్షణ, ధైర్యం, త్యాగం వంటి విలువలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, వర్ధంతి కార్యక్రమాలకు పరిమితం కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్, అశోక్, గార్ల మండల నాయకులు తిరుమలేష్, నాగేష్, కళ్యాణ్, వీరన్న, రమేష్‌తో పాటు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com